మనం హైదరాబాద్

మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 16



సోమవారం రోజు 78వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, ఈటల రాజేందర్



న్యూయర్ వేడుకల్లో పార్టీల ఖర్చు

500 కోట్లు

నోట్ల బంద్ ఉన్న గత సంవత్సరం 300కోట్ల రూపాయలు

2 లో..

- గ్రేటర్‌లో 520కి పైగా మద్యంషాపులు, 495 బార్లు, 30కి పైగా క్లబ్,పబ్, రిసార్టులు
- గాయాలపాలైన వారు 238 మంది,
- పోలీసులపై వీరంగం చేసి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండ్



నగర ఆసుపత్రుల్లోనే 182కు పైగా

సాధారణ జననం

2018 తొలిరోజు జన్మించిన నవజాత శిశువులు

11-11-11.తేదిన లో 215 మంది ఎక్కువ సిజరిన్‌లే

హైదరాబాద్, జనవరి 1 మనంన్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా ఎంతో మంది తమబిడ్డలకు జన్మనివ్వాలని కోరుకుంటారు. కానీ అతి అరుదైన తేది, నెల, సంవత్సరాలు కలుస్తుంటాయి. దీనిలో ప్రధానంగా అందరూ లక్కిగా బావించూ సంఖ్యల్లో 1,5, 8, 9,11, 16, 18, 21 సంఖ్యలుంటాయి. గడిచిన ఏడు సంవత్సరాల క్రితం కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జనవరి

మిగతా 2లో...

'నేను మారుతాను' షురూ..!

- కమిషనర్‌తో సహా అధికారుల ప్రతిజ్ఞ
- కమిషనర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఉన్నతాధికారులు, జెడ్‌సీలు, డీసీలు
- ఈ యేడాదిలోనూ 'స్వచ్ఛ'లో ముందుంచుతాం
- జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా. బి.జనార్ధన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 1(మనం న్యూస్): గ్రేటర్ హైదరాబాద్‌ను స్వచ్ఛ నగరంగా మార్చేందుకు 'మనం మారుదాం..నగరాన్ని స్వచ్ఛంగా మారుద్దాం..' అనే నినాదాన్ని బల్దియా తీసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా నగరవాసులను చైతన్యపర్చేందుకు పది సూత్రాలు కలిగిన మార్గదర్శకాలనూ కూడా 4రోజుల ముందే జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి విడుదల చేశారు. అయితే సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జెడ్సీలు, డీసీలు,

మిగతా 2లో...



సాధారణ జననం

(మొదటి పేజీ తరువాయి)

1వ తేదిన 215 మంది జన్మించారు, వీరిలో ఎక్కువశాతం సేజరిన్ చెయించుకొని మరి వారి బిడ్డలకు జన్మనిచ్చారు, నగరంలోని ప్రసూతి ఆసుపత్రులైన సుల్తాన్ బజార్, పేట్లబురుజు, మలక్‌పేట ఏరియా, నీలోఫర్, హైదరాబాద్ జిల్లా ఆసుపత్రులతో పాటు తదితర ఆసుపత్రుల్లో 182 మంది శిశువులు జన్మించారని వైద్యులు తెలిపారు. ఈసంఖ్య అర్ధరాత్రి వరకు పెరవచ్చని స్పష్టం చేశారు. అవసరం అయితే మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిజరిన్ చెయడం జరుగుతుందని తెలిపారు. పుట్టిన శిశువులు అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని వైద్యులు తెలిపారు.

'నేను మారుతాను' షురూ..!

(మొదటి పేజీ తరువాయి)

ఇతర జోనల్ అధికారులు బల్దియా ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛత కోసం ''నేను మారుతాను' 'అనే పది అంశాల ప్రతిజ్ఞను కమిషనర్ బి.జనార్దన్‌రెడ్డితోపాటు జీహెచ్‌ఎంసీ అధికారులు చేపట్టారు. ఉన్నతాధికారులు చేతులు ముందుకు చాచి ఈ ప్రతిజ్ఞ చేశారు. 2018లోనూ కూడా గతేడాది మాదిరిగానే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలోనే మొదటి స్థానంలో నిల బెడతామని పునరుద్ఘాటించారు. ఈ నినాదంతో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, స్వయం సహాయక బృందాలు ఇతర సమావేశాల సందర్భంగా హాజరైనవారిచే ప్రతిజ్ఞ చేయించాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

న్యూ ఇయర్ వేడుకల్లో రూ.500 కోట్లు

హైదరాబాద్, జనవరి1(మనంన్యూస్): కొత్త సంవత్సరం ప్రారంభం సందర్బంగా యువత హుషారుగా గమత్తుగా మద్యం సేవనం, ఆహరం ఖర్చు సుమారు రూ500కోట్లకుపైగా అయిందని నిపుణులు పేర్కొన్నారు, గత సంవత్సరం నోట్ల రద్దు అయినప్పటికి ఎక్సైజ్ లెక్కల ప్రకారం సుమారు రూ 300కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం నోట్ల కటకట తీరడంతో పబ్స్, క్లబ్స్, రిసార్ట్, బార్లు, వైన్ షాపులు కిటకిటలాడాయి. దీనితో సాధారణ రోజుల్లో మాములుగా ఉండే మద్యం అమ్మకాలు న్యూఇయర్ సందర్భంగా 4రేట్లు పెరిగిందని వ్యాపారులు స్పష్టం చేశారు.

చిందేసిన మందుబాబులు..

గ్రేటర్‌పరిధిలో 520కి పైగా మద్యం షాపులు,495కి పైగా బార్లు, 35కి మించి పబ్‌లు, క్లబ్‌లు, రిసార్టులు, ఉండగా అధికశాతం బీర్లు విస్కి అమ్మకాలు ఉండగా, పబ్స్‌లో కాక్‌టేల్స్ , క్లబ్ , రిసార్టుల్లో వైన్ బీరు ఎక్కువగా అమ్ముడు అయినట్లు సమాచారం. కొన్ని చోట్ల తెల్లవారు జామువరకు డిజె హోరులో యువత జోరుగా చిందేసినట్లు తెలిపారు పలువురు యువకులు, దీనికి ప్రధానకారణం నగరంలో పోలీసుల తనీఖీలు ఎక్కువగా కావడంతో ఉదయన్నే యాంగోవర్ పెగ్‌తో నివాసాలకు వచ్చినట్లు పలువురు యువతి యువకులు తెలిపారు. న్యూ ఇయర్‌జోష్‌లో యువత ఆనందానికి పగ్గాలు లేకుండా హైస్పిడ్‌తో వాహనాలను నడిపి ప్రమాదాల బారిన పడ్డారు, ఇందులో ఎల్‌బినగర్‌లో మెట్రోపిల్లర్ల కొసం తీసిన గుంతలో ఒ క్యాబ్ డ్రైవర్ హైస్పీడ్‌తో వచ్చి గుంతలో కారుతో సహ పడిపోయాడు. ప్రభుత్వ ఆసుపత్రులైన ఉస్మానియా, గాంధీ, సరోజినీ దేవి, ఆసుపత్రులలో గాయాలపాలైన వారు 238 మంది చికిత్సలు పొందారు,వీరిలో ఎవ్వరికి ప్రాణహాని లేదని వైద్యులు తెలిపారు.

తీవ్రగాయాల పాలైన వారిలో..

నాంపల్లి ప్రాంతానికి చెందిన ఆనంద్,(40) సాలేహ, 22, మహ్మద్ మస్తాఫా,25, మలక్ పేటకు చెందిన అభిలాష్ 23, కదీర్ 26, షిజాన్ 25, అబిడ్స్ ప్రాంతానికి చెందిన రవిందర్, 45, గూలిగూడాకు చెందిన సుమిత్ 22, బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన వసంత26, తదితరులకు తీవ్రగాయాలు కాగా చికిత్సలు అందించి డిస్‌చార్జ్ చేసినట్లు తెలిపారు, వీరు అధికంగా మద్యం సేవించడంతోనే గాయాలపాలైనట్లు వైద్యులు నిర్ధారించారు.

కాచిగూడ ప్రాంతంలో పోలీసులు డంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చెస్తుండగా అదే ప్రాంతానికి చెందిన రామార్జున్ 25, పోలీసులతో వాగ్వావాదానికి దిగి సుమారు రెండు గంటలపాటు వీరంగం చేయడంతో పాటు పోలీసులతో దురుసుగా ప్రవర్తించి వారి విధులకు ఆటకం కలిగించిన కారణంగా కాచిగూడ పోలీసులు రామార్జున్‌ని చంచల్‌గూడా జైల్‌కు రిమాండ్ చేశారు.

అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు





సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సతీష్‌గౌడ్, గవర్నర్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్న కాండూరి, ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రావణ్‌కుమార్

కూకట్‌పల్లి, కెపిహెచ్‌బికాలనీ, బాలానగర్, జనవరి 1, మనం న్యూస్ : నగర శివార్లలోని కూకట్‌పల్లి, శేరి లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో సోమవారం నూతన సంవ త్సర వేడుకలను అన్ని వర్గాల ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకు న్నారు. ఆదివారం రాత్రి నుంచి మొదలైన న్యూ ఇయర్ జోష్ సోమవారం కొనసాగింది. వివిధ పార్టీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు నూతన సంవత్సర వేడుక ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫతేనగర్ డివిజన్ కార్పొరే టర్ పండాల సతీష్‌గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుని కలిసి నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలిపారు. బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ కాండూ రి నరేం ద్రాచార్య రాష్ట్ర గవర్నర్ నరసింహన్ దంపతులను కుటుంబ సమేతంగా కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. మూసాపేట కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఎంపీ కేశవరావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గం టీఆర్ఎస్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలాజీనగర్ డివిజ న్ పరిధిలోని ఐడీఎల్ చెరువు వద్ద ఆదివారం రాత్రి మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ అనితశ్రీపాల్, కూకట్‌పల్లి నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు గుబ్బల జ్యోతి, భవాని, ఉద యరాణి, మున్ని, ఉమావతిగౌడ్, లత, ప్రభ, రవి చంద్రకళ, అరుణశెట్టి, సావిత్రి, బండి సుధ పాల్గొ న్నారు. కెపిహెచ్‌బికాలనీ తొమ్మిదో ఫేజ్‌లో సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘన ంగా నిర్వహించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, నాయకులు స్థానిక కార్పొ రేటర్ మందడి శ్రీనివాసరావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన కేక్ కట్ చేసి పంచారు. కార్య క్రమంలో జాస్తి శ్రీధర్, నాని, కోటేశ్వరరావు, సత్తార్, హను మంతరావు, హరిబాబు, రామారావు, మణి,లత, భారతి, ఇందిర, ఆదిలక్ష్మి పాల్గొన్నారు. బాలాజీ నగర్ డివిజన్ టెంపుల్ బస్టాప్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి, సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు హరీష్‌రెడ్డి దంపతులు ముఖ్య అతి థులుగా హాజరై కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు, నాయ కులకు శుభా కాంక్షలు తెలిపారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధి లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అల్లాపూర్ డివి జన్ పరిధిలోని వివేకా నందనగర్ ఎల్లాద్దం చర్చి లో నిర్వహించిన నూతన సంవ త్సర వేడుక లకు స్థానిక కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ ముఖ్య అతిథి గా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో పాస్టర్ అనిల్‌కుమార్, రాంరెడ్డి, రవీంద ర్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్, ఇస్మాయిల్, లక్ష్మి, దస్తగిర్, మల్లేష్, సుదర్శన్‌గుప్త, పులి శ్రీను పాల్గొన్నారు.





కేక్ కట్ చేస్తున్న కావ్యహరీష్‌రెడ్డి దంపతులు, ఐడీఎల్ చెరువు వద్ద టీఆర్ఎస్ మహిళల కోలాహలం, చర్చిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న సబీహాబేగం

కాంగ్రెస్ పార్టీలో కష్టించే వారికే గుర్తింపు

- మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ



గంధం రాజుకి నియామక పత్రం అందజేస్తున్న సర్వే

కెపిహెచ్‌బికాలనీ, జనవరి 1, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీలో కష్టపడ పని చేసేవారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కెపిహెచ్‌బికాలనీ డివిజన్ అధ్యక్షుడుగా గంధం రాజు నియమితులయ్యారు. ఆయనకు సోమవారం సర్వే నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటం కోసం కార్యకర్తలు, నాయకులు తీవ్రంగా కషి చేయవలసిన అవసరం ఉందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అసత్య ప్రచారం, ఆర్భాటాలతో ప్రజల ను మభ్య పెట్టాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఎక్కువ కాలం కొనసాగదని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం గంధం రాజు మాట్లాడుతూ డివిజన్‌లో పార్టీ అభివద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు క్యామ మల్లేష్, కూకట్‌పల్లి అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జి.వెంగళరావు, గంధం కరుణాకర్‌నాయుడు, గాలి బాలాజి, ఎడ్ల ప్రభాకర్, చున్నుపాషా, కష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

సమాజంలో మార్పు కోసం కృషి చేయండి



సీఐ శంకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

జీడిమెట్ల, జనవరి 1, మనం న్యూస్ : సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జీడిమెట్ల సీఐ శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జీడిమెట్ల పోలీసుస్టేషన్ పరిధిలోని సామాజిక కార్యకర్తలు, స్థానిక నాయకులు ఆయనను కలిసి పూలబోకేలతో నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు మహ్మద్ అబ్దుల్‌ఖాదర్, మహ్మద్ రహీం, వేణుయాదవ్, తేజ యాదవ్, రమేష్, రమ్మీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య కొత్త సంవత్సర వేడుకలు

చందానగర్, జనవరి 1, మనం న్యూస్ : పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రజలు ఆనందోత్సాహల మధ్య వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. చందానగర్ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డికి, హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితజగదీశ్వర్‌గౌడ్‌కు పలు కాలనీల వారు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



వనస్థలిపురంలోని సిరియా అనాథాశ్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేసి అనాథ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న తెలంగాణ బీసీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ముద్దగోని సతీష్‌గౌడ్

యువజన సమాఖ్య రెడ్డి సంక్షేమానికి సహాయసహకారాలు అందజేస్తా



వేముల సంతోష్ రెడ్డి

ఉప్పల్ జోన్, జనవరి 1 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర రెడ్డి సామాజిక సర్వజనిక సంక్షేమ సంఘానికి తన వంతు సహాయసహకారాలు నిరంతరం అందజేస్తూ వారి అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రెడ్డి సామాజిక సంక్షేమ యువజన సంఘం అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి అన్నారు. ఉప్పల్‌లోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో రెడ్డి సామాజిక యువజనులు వెనుకబడి ఉన్నారని, విద్య,ఉద్యోగ, అర్థిక,రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలంగాణ ప్రభుత్వం హయంలో యువకులకు పలు రాయితీలు కల్పించేందుకు ప్రభుత్వానికి వినతులు అందజేస్తానన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిరుపేద విద్యార్థులకు ఇబిసి సౌకర్యం కల్పించేలా తాను కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి, శ్రీనువాసు రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేకు కట్ చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, వేడుకల్లో పాల్గొన్న అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి, తదితరులు (అమీర్‌పేట, మనం న్యూస్)

నియామక పత్రం అందచేత

వనస్థలిపురం, జనవరి 1, మనం న్యూస్ : తెలంగాణ బీసీ యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనా మట్ట రాజుయాదవ్‌కు తెలంగాణ రాష్ట్ర బీసీ యూత్ వింగ్ అధ్యక్షులు ముద్దగోని సతీష్‌గౌడ్ నియామక పత్రాన్ని సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పాటుపడుతుందని బీసీ యువతకు బడ్జెట్‌లో నిధులు కెటాయిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందచేస్తున్న ముద్దగోని సతీష్‌గౌడ్

మంద కృష్ణమాదిగకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

హయత్‌నగర్, జనవరి1, మనం న్యూస్ : మందకృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి నతూన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు బత్తిన సుధా కర్ మాదిగ, ఎల్బీనగర్ ఎమ్మార్పీస్ అధ్యక్షులు బలరాంమాదిగ, జైపాల్ మాదిగ, ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు సంజీవ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఘనంగా జన్మదిన వేడుకలు



మధుసూధన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న భాస్కర్‌రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 1, మనం న్యూస్ : ఆర్‌కేపురం డివిజన్ కాంగ్రెస్ నాయకులు బండి మధుసూధన్ జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆద్వర్యంలో కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ముప్పై ఏళ్ళనాటి సమస్యకు పరిష్కారం



నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్న ఎల్బీనగర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్-4 పారిశుద్ధ సిబ్బంది

ఎల్బీనగర్, జనవరి 1, మనంన్యూస్: సీఎం రోడ్డులో ప్రభుత్వ పాఠశాల వెనకాల 30 సంవత్సరాలుగా ఉన్న చెత్త పాయింట్‌ను సోమవారం పారిశుద్ద కార్మికులు అక్కడి నుండి తొలగించి ఆప్రాంతంలో నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజిముద్ధిన్, శంకర్, అంజయ్యా, ఎస్ఎఫ్ఏ ప్రకాశ్, శివ, ఆనంద్, పారిశుద్ద్య కార్మికులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు మాసపత్రికలు ఎంతో ఉపయోగకరం



ప్రతిబింబం మాసపత్రికను ఆవిష్కరిస్తున్న కాచం సత్యనారాయణ గుప్త, గవర్నర్ దంపతులు

ఎల్బీనగర్, జనవరి 1, మనం న్యూస్: ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగులకు మాస పత్రిక ఎంతో ప్రయోజకరమని తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ పేర్కొన్నారు. సోమవారం రాజ్‌భవన్‌లో ప్రజాబింబం మాస పత్రికను ఆ పత్రిక చీఫ్ ఎడిటర్ డా॥ కాచం సత్యనారాయణ గుప్త, గవర్నర్ దంపతులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వార్త సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. సామాన్యులకు సమాచారం తెలియజేసేందుకు మాస పత్రికలు ఎంతో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు పత్రికలు, మాస పత్రికలను చదవడం అలవాటు చేసుకోవడం ద్వారా జ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎడిటర్ దివ్వెల వీరు, కాచం సాయి తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

ఉప్పల్ జోన్,జనవరి 1 (మనం న్యూస్) : ఈ నెల 7న ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెడ్డి సామాజిక సర్వజనిక సంక్షేమ సంఘం అధ్వర్యంలో 3వ వార్శికోత్సవానికి రావాలని తెలంగాణ రాష్ట్ర హోంశాఖామాత్యులు నాయిని నార్సింహ్మా రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలంగాణ రాష్ట్ర రెడ్డి సామాజిక సర్వజనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తె లిపారు. ఈ సందర్భంగా హోంమంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనువాసు రెడ్డి, కామిడి సిద్దారెడ్డి, సురవి సత్యపాల్ రెడ్డి, యాదగిరి రెడ్డి, నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ అడహాక్ కమిటి సభ్యుడు మేకల హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హోంమంత్రి నాయిని నార్సింహ్మా రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సంఘం అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి తదితరులు





నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, కడియం శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప్పల్‌కు చెందిన టిఆర్ఎస్ అడహాక్ కమిటి సభ్యుడు మేకల హన్మంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి

నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయాలలో ప్రత్యేక పూజలు

గడ్డిఅన్నారం, జనవరి 1, మనం న్యూస్ : ఆంజనేయుడు భక్తాగ్రేసుడని, అచంచల భక్తి ప్రపత్తులకు నిదర్శనమని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు ధీరేంద్ర అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ కోదండరాం నగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా సోమవారం ఉదయం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి వెన్నతో అలంకరించారు. వందలాది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ధీరేంద్ర మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా భక్తులు కోరిన కోరికలు తీర్చి వారి పాలిట కల్ప వృక్షంగా ఈ దేవాలయం వర్ధిల్లుతున్నదని, ఆంజనేయునికి ఎంతో ఇష్టమైన వెన్నతో(నవనీతం) అలంకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ట్రస్టీలు జయలత, వనం నర్సింహ్మా రావు, సోమేశ్వర్, మనోహర్, అర్చకులు సతీష్, ఎస్వీఇన్‌ఫోటెక్ డైరెక్టర్ కమలాకరరాజు, భక్తులు పాల్గొన్నారు.





శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు

సత్యనారాయణ స్వామి దేవాలయంలో....

ధనుర్మాసం చతుర్దశి, ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా గడ్డిఅన్నారం లలితానగర్‌లోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని వెన్నతో అలంకరించి తిరుప్పావై సేవ నిర్వహించి ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ చీదర నాగేందర్, ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ధనుర్మాసం సందర్భంగా నెల రోజులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తామని, సంక్రాంతి రోజు గోదాకళ్యాణం వైభవంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం వితరణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరేశం, కుమార స్వామి, లక్ష్మినారాయణ, దేవాలయ అర్చకులు వెంకటరమణాచార్యులు, శ్రీనివాస్, శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (అమీర్‌పేట, మనం న్యూస్)



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆయన నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుతున్న సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మిబాల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఖలీల్ బేగ్, కొలను బాల్‌రెడ్డి, గోపీలాల్ చౌహాన్ తదితరులు (అమీర్‌పేట, మనం న్యూస్)

సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలి : ఎమ్మెల్యే



అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతల

అమీర్‌పేట, జవవరి 1, మనం న్యూస్ : స్వచ్ఛంద సంస్థలు, ఆర్థిక స్థోమత కలిగిన వారు సేవా కార్యక్రమాలను ప్రోత్సహించాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. పంజాగుట్ట ప్రేమ్‌నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో సోమవారం సాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు చేయూతనివ్వడంతో పాటు, ఉపాధిని, ఉద్యోగ అవకాశాలను కల్పించే చేపట్టాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, నరేందర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలండర్లు శుభకార్యాలకు ఎంతో ఉపయోగం

– ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



వర్తక సంఘం క్యాలండర్‌ను విడుదల చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

ఉప్పల్‌జోన్, జనవరి 1 (మనంన్యూస్) : భవిష్యత్తు వర్తమానం కోసం, మంచి చెడులు ,తిథుల అన్ని చూసుకొని నడుచుకునేందుకు ప్రతి వ్యక్తికి క్యాలండర్ ముఖ్య అవసరమని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. నూతన సంవత్సరం 2018 వర్తక సంఘం క్యాలండర్‌ను రామంతాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముందు ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ నేటి సమాజానికి క్యాలండర్ అనేది చాల ఉపయోగకరమని పండుగలు, మంచి రోజలు అనేవి చూసుకొని శుభ మూహూర్తాలు చేసుకునేందుకు క్యాలండర్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంగం సభ్యులు శంబు కృష్ణయ్య,నర్సింహ్మా రెడ్డి, గ ణేశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బోనాల కాంప్లెక్స్‌లో ధరల తగ్గింపు



సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్ః బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ బోనాల కాంప్లెక్స్‌లో తగ్గించిన ధరలు జనవరి 1 జనవరి నుంచి అమల్లోకి వస్తాయని ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఎం.వి.శర్మ తెలిపారు. ఆలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచనల మేరకు దేవాలయ ధర్మకర్తల మండలి ధరల తగ్గింపు పై ఏకగ్రీవ తీర్మాణం చేసింది. దేవాదాయ శాఖ కమిషనర్ తీర్మాణానికి ఆమోదం తెలిపారని వారు వివరించారు. సాధారణ భక్తుల సౌకర్యార్థం బోనాల కాంప్లెక్స్‌లో గతంలో రూ.1500లు ఉన్న ధరను 1200, రూ.800లు ఉన్న దానిని 500లు, రూ.500లు ఉన్న దానిని 300లకు తగ్గించినట్లు తెలిపారు. కార్ర్యకమంలో ధర్మకర్తలు బి.ఆర్.నారాయణరాజు, హన్మంత రావు, శంఖు, శ్రీనివాస్ గౌడ్, అశోక్‌లతోపాటు పాల్గొన్నారు.

సుశీల్ కిడ్నాప్ కేసులో ఆరుగురు అరెస్ట్

ఉప్పల్ జోన్, జనవరి 1 (మనం న్యూస్) : గత సంవత్సరం క్రితం ఓ ప్రైవేట్ స్కూల్ డైరక్టర్ ను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన సంఘటనలో 6 గురు నిందితులను అరెస్ట్ చేయగా మరో నిందితుడు పారిపోయిన సంఘటన మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మల్కాజ్‌గిరి డీసీపీ ఉమా మహేశ్వర్ శర్మ ముందు నిందితులను హాజరుపరిచారు.ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాకు చెందిన చలగోని సంతోష్ (42),బెల్లంపల్లి, మంచిర్యాల్‌కు చెందిన అలగోటి రాహూల్ (27), పెద్దపల్లి గోదావరి కనికి చెందిన ఎరుకుల కిరణ్ (26), బెల్లంపల్లి, మంచిర్యాల్‌కు చెందిన ఏలూరి నరేశ్ (26),బెలంపల్లి మంచిర్యాల్‌కు చెందిన ఎండి, యూనీస్ ఖాన్ (27),బెల్లంపల్లికి గాంధీనగర్ కు చెందిన కావేటి రాజ్ కుమార్ (26), పెద్దపల్లికి చెందిన హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న (గడ్డి సదానంద్ అలియాస్ నందులు (38)పరారీలో ఉన్నాడు) చెందిన వారిని డీసీపీ ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ ఉమా మహేశ్వర్ శర్మ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బొడుప్పల్ కు చెందిన పల్లవి మోడల్ స్కూల్‌కు చెందిన డైరక్టర్ సుశీల్, గడ్డి సదానంద్ అలియాస్ నందు (పరారీలో ఉన్నాడు) వీరిది కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి చెందిన వీరిరువురు మిత్రులు, బంధువులు కూడా అవుతారన్నారు. కాగా సదానంద్ వ్యాపారంలో ఇబ్బందులు ఎదురై లాస్ కావడంతో అతనికి ఉన్న చెడుబుద్ధితో అతని మిత్రుడు సుశీల్ ను కిడ్నాప్ చేసి కోటి రూపాయలు డిమాండ్ చేయాలని అతని మిత్రులను మరో ఆరుగురిని కూడా గట్టుకొని డిసెంబర్ 14 ,2016లో స్కూల్‌నుంచి ఇంటికి వెలుతుండగా బొడుప్పల్ ప్రాంతంలోనే సుశీల్ కారును అడ్డగించి కిడ్నాపర్లు మంకీ క్యాపులు ధరించి కిడ్నాప్ చేశారు. దీంతో బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు పలు టీమ్‌లుగా విడిపోయి గాలించారు. అప్పట్లో పెద్ద ఎత్తున సంచలనం చేసిన ఈ సంఘటనలో నిందితులు సుశీల్‌ను వదిలిపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి నుంచి ఇప్పటి వరకు పరారీలో ఉన్న నిందితులను పట్టుకునే క్రమంలో గాలిస్తున్న ఎస్‌ఓటి పోలీసులు గత నెల 31న తార్నాక ప్రాంతంలో ఓయు పోలీస్‌స్టేషన్ సమీపంలో కారులో వెలుతున్న నిందితులను చాకచక్యంగా నిందితులను పట్టుకోగా మరో నింది తుడు పరారీలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుల వద్ద గల మారణాయుదాలు,పిస్టోల్, మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషన ల్ డీసీపీ సయ్యద్ రఫీ, ఎస్‌ఓటి డీసీపీ నవీన్ కుమార్, మేడిపల్లి ఇన్స్‌పెక్టర్ జగన్నాథ్ రెడ్డి, ఎస్‌ఐలు మహేశ్, సత్యనారాయణ, ఎస్‌ఓటి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.


మేడిపల్లి పోలీస్ స్టేషన్లో నిందితులను హాజరు పరచిన దృశ్యం

కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దేవేందర్

మౌలాలిహెచ్‌బీ కాలనీ జనవరి1, మనం న్యూస్: హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని వెంకటేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.దేవేందర్ , అసోసియేషన్ సీనియర్ సిటి జన్ సలహాదారుడు ఐ.సోమయ్య చేతుల మీదుగా ఆదివారం రాత్రి 2017కు వీడ్కోలు పలుకు తూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కొత్త క్యాలెండర్‌ను వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ నాయ కులు శ్రీపతి, వసంతరావు, రఘురాములు, సోమయ్య గుప్తా, హనుమాన్ దాస్‌గౌడ్, భాస్కర్, కిష్టయ్య, నర్సయ్య కృష్ణగుప్తా, మల్లేష్‌గుప్తా, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వంద దాటిన బామ్మ పుట్టిన రోజు

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్ : తన వందవ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు బల్కంపేటకు చెందిన ఈశ్వరమ్మ. మూడు తరాల రక్తసం బంధీకుల మధ్య జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆమె భర్త లక్ష్మారెడ్డి 99 సంవత్సరాల వరకు జీవించి మృతి చెందారు. వంద దాటినా కూడా ఇప్పటికీ ఈశ్వరమ్మ ఆరోగ్యంగా ఉన్నారు. ఆమె పుట్టిన రోజు వేడుకల్లో స్థానికులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఆరోగ్య రహస్యాలను తెలుసుకున్నారు.


పుట్టిన రోజు వేడుకల్లో ఈశ్వరమ్మ

వార్డు ఆఫీసు ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు



మౌలాలి హెచ్‌బీ కాలనీ జనవరి 1, మనం న్యూస్ : హెచ్‌బీ కాలనీ వార్డు ఆఫీసు ఆవరణలో ఆదివారం రాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కేక్‌ను కట్ చేశారు. డివిజన్‌లోని ప్రజలు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని, 2018లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని , డివిజన్ ను హైదరాబాద్‌లోనే ఆదర్శవంతమైన డివిజన్‌గా నిలుపుతామని ఈ సందర్భంగా అన్నారు. కేక్‌ను కట్ చేసిన అనంతరం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, కార్యదర్శి ప్రసాద్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, బోదాసు రవి, రాజు, నర్సి oహ్మ, వార్డు మెంబర్లు రమేష్, అలి వేలు, పద్మావతి, వసంత రావు, ప్రియాంక, శోభా, భాగ్యక్క, భారతి, పద్మ, లక్ష్మీ,భూలక్ష్మీ, అఫ్రోజ్, కుమార్, నరహరి, లక్ష్మీ నారాయణ, మల్లేష్, సూర్య ప్రకాశ్, నర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.

లేడీస్ హాస్టల్‌పై ఆకతాయిల దాడి

ఎల్బీనగర్, జనవరి 1, మనంన్యూస్: సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి వి.వినగర్ లోని ప్రైవేటు బాలుర వసతి గృహంలో కొంత మంది యువకులు ముఠాగా ఏర్పడి స్థానికంగా ఉంటున్న లేడీస్ హాస్టల్ ను టార్గెట్ చేస్తూ అమ్మాయిలను వేదిస్తున్నారు. వివరాలోకి వెళ్తే ఆదివారం రాత్రి సదరు ముఠా మద్యం సేవించి మైత్రీ లేడీస్ హాస్టల్‌లోకి చొచ్చుకొని వెళ్ళేందుకు ప్రయత్నించడంతో వారిని అడ్డుకొని వారితో వారించడానికి ప్రయత్నించిన హాస్టల్ నిర్వాహకుడు భాస్కర్, వాచ్‌మెన్ పై దాడిచేసి హాస్టల్ భవనంను ధ్వంసం చేసి అలజడి సృష్టించడంతో బయాందోళనకు గురైన హాస్టల్ యువతులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆకతాయిల ముఠాను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. గతంలోను పలుమార్లు కాలనీవాసులు ఎన్ని సార్లు పిర్యాధులు చేసినా పట్టించుకోలేదని ఇప్పటికైనా వీరిపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు పోలీసులను వేడుకోవడం జరిగింది.

విద్యుత్ తీగల రాపిడికి గడ్డి కుప్ప దగ్ధం


విద్యుత్ తీగల మెరుపులకు కాలిపోతున్న గడ్డికుప్ప

కొడంగల్ ,జనవరి 01, మనం న్యూస్: విద్యుత్ తీగల రాపిడికి గ డ్డికుప్ప దగ్ధమయిన సంఘటన మండల పరిదిలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెలితే బాధితుడు కొత్తింటి పకిరప్ప తెలిపిన వివరాల మేరకు మండల పరిది లోని లక్ష్మీపల్లి గ్రామంలో సోమ వారం నాడు మద్యాహ్నం సమయంలో గాలి అలజడికి విద్యుత్ తీగలు ఒకదాని కోకటి తాకిడికి గురైనందున అ సమయంలో విద్యుత్ సరఫరా ఉండటంతో తీగల మెరుపులు గడ్డీకుప్ప పై పడడంతో కుప్ప గడ్డీ కాలిపోయింది. కాలిపోయిన గడ్డి కుప్ప విలువ 10వేల రూపాయలు ఉంటుందాని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అదుకోవాలని అన్నారు.

నల్లగండ్లలో యువకుడి దారుణ హత్య


జగదీష్(ఫైల్‌ఫోటో)

చందానగర్,జనవరి1, మనం న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తి ని హత్య చేసిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపన్‌పల్లి కి చెందిన జగదీష్ (35) నల్లగండ్ల వద్ద గల అపర్ణ కన్‌స్ట్రక్షన్ లో పనిచేస్తున్నా డు. కాగా ఆదివారం రాత్రి హుడా లేఅవుట్ లో సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి పారిపోయినట్లు గుర్తించారు. ఆదారాల కోసం డాగ్‌స్క్వాడ్‌ని రప్పించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

ఘనంగా కొత్త ఏడాది సంబురాలు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 1, మనం న్యూస్ : దమ్మాయిగూడలోని వేదాద్రినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల భాస్కర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాలనీలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం సంక్షేమ సంఘం నాయకులంతా కలిసి నూతన సంవత్సరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ఆకుల భాస్కర్ మాట్లాడుతూ వేదాద్రినగర్ కాలనీ లోని ప్రతి కుటుంబం , ప్రతి పండుగ రోజు తామంతా కలిసి సంబరాలు జరుపుకోవడం ఆనవాయతీగా వస్తుందని, ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాలనీలోని ప్రతి కుటుంబం విచ్చేసి ఈ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి నూతన సంవత్సం శుభాకాంక్షలు తెలిపారు. వార్డు సభ్యుడు సంపన బోలు హరి నర్సింహ్మ గౌడ్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమం సంఘం నాయకులంతా కలిసఇ కట్టుగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం అభినందనీ యమని ఈ వేడుకలల్లో పాల్గొనడానికి ఆహ్వానిం చిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులకు దన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు హరిగౌడ్‌ను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంయుక్త కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారి బిఎస్‌పీఏ శాస్త్రీ, సభ్యులు సుందర్ పిళ్లే, శ్రీకుమార్, మహిళా నాయకురాళ్లు ఆకుల మంజుల, మెరుగు సునిత, లలిత, రమ్యచౌదరి, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకలల్లో భాగంగా కేక్‌కట్ చేస్తున్న అధ్యక్షుడు భాస్కర్



వార్డు సభ్యుడు హరిగౌడ్‌ను సన్మానిస్తున్న కాలనీ వాసులు

రైతులు విద్యుత్‌ను సక్రమంగా వినియోగించుకోవాలి

సిఎండిలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డిలు



పోతాయిపల్లి పరిధిలోని వెంకట్‌రెడ్డి పొలంలో 24 గంటల విద్యుత్‌ను ప్రారంభిస్తున్న సిఎండిలు

శామీర్‌పేట, జనవరి 01, మనంన్యూస్ : ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నారని దానిని సక్రమంగా వినియోగించుకోని పంటలు పండిచుకోవాలని ట్రాన్స్‌కో ఇఎండి ప్రభాకర్‌రావు, టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం అర్ద రాత్రి శామీర్‌పేట ంండలంలోని పోతాయిపల్లి పరిధిలోని ఎల్లారెడ్డి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నమ్మకాన్ని రైతులు నెరవేర్చాలని రైతులకు సూచించారు. ఆటోమెటిక్ స్టార్టర్లు స్వచ్ఛందంగా తీసివేయాలని పేర్కొన్నారు. రైతులను చిరునవ్వులతో పలకిరస్తు విద్యుత్ వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాక డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఎస్ఈ స్వామిరెడ్డి, ఆర్.ఆర్. ఈస్ట్ ఎస్ఈ మోహన్‌రెడ్డి, డిఈ రత్నాకర్‌రావు, శామీర్‌పేట ఏఈ ఎ.మోష, అలియాబాద్ ఏఈ ఎస్.శ్రీకాంత్, మేడ్చల్ టౌన్ ఏఈ విజయ్‌కుమార్, అసిస్టేంట్ లైన్‌మెన్ సంజీవరెడ్డి, అర్టిసన్ విద్యుత్ ఉద్యోగులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, రైతులు వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, సీతారాంరెడ్డి, అకిల్‌గౌడ్, ఉమేష్ పాల్గొన్నారు.

ప్రజలంతా సు:ఖ సంతోషాలతో గడపాలి

-నాగారం సర్పంచ్ కవుకుంట్ల చంద్రారెడ్డి



చంద్రారెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 1, మనం న్యూస్ : కీసర మండలం నాగారం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాగారం గ్రామ ప్రజలలో నూతన సంవత్సరం నూతన వెలుగులు నింపాలని భగవంతుడిని కోరుతున్నానని మేడ్చేల్ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, నాగారం సర్పంచ్ కవుకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో గడపాలని, అనుకున్న లక్షా ్యలను చేరుకోవాలని ఆకాంక్షించారు. 2018లో ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని , గ్రామ అభివృద్ధి కోసం స్ధానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎంతో పాటు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలకు ఫలాలు అందుతున్నాయన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టని విధంగా సీఎం కేసీఆర్ ప్రజల పాలిట ఆరాధ్య దైవంగా మారాయని ఆయన పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో గ్రామంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నాగారం గ్రామ ప్రజలంతా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

దమ్మాయిగూడ ప్రజలకు కార్తీక్‌గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



కార్తీక్‌గౌడ్

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 1, మనం న్యూస్ : దమ్మాయిగూడ గ్రామ ప్రజలకు తెరాస నాయకులకు ఉప సర్పంచ్ కార్తీక్‌గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దమ్మాయిఒగూడ గ్రామం అభివృద్ధి, సంక్షేమంలో గ్రామ ప్రజలు పాలుపంచుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించాలని 2018లో కూడా ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు చురుకుగ్గా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పాటు నందించాలని ,నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో కోట్లాది రూపాయులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టం జరిగిందని, రానున్న రోజుల్లో మరింత అబివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి మేడ్చల్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి తోడ్పాటు నందిస్తూ గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నారని ,ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి నాయకత్వంలో మేడ్చల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందినదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు సైతం తిరిగి టీఆర్ఎస్ పార్టీ పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి పార్టీని గెలిపించుకుందామని ఆయన కార్యకర్తలకు సూచించారు.

భగీరథ 'స్లో' క్షేత్రస్థాయిలో ఇంకా పూర్తికాని నిర్మాణ పనులు

- 210 ట్యాంకులకు 112 ట్యాంకులే ప్రారంభం
- చాలా గ్రామాల్లో పనులకు ముందుకు రాని కాంట్రాక్టర్లు



పెద్దనందిగామలో నత్తనడకన కొనసాగుతున్నా వాటర్‌ట్యాంక్ పనులు

కొడంగల్, జనవరి 01,మనం న్యూస్ : కొడంగల్ నియోజకవర్గం 5 మండలాలలోని అన్ని గ్రామల్లో ఇంటింటికి తాగునీటి నల్లా కనెక్షన్ పభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 210ట్యాంకుల నిర్మాణం, 217కి. మీటర్ల మేర పైపు లైన్లా నిర్మా నానికి రూ.55 కొట్లు మాంజూరు చేసింది. ప్రకణళిక రూపొందించిన గ్రామాలనింటికి క్రష్ణ నది నీటినే తాగునీటిగా అందించాలని ప్రభుత్వం పనులు ప్రారంభించింది. కాని గ్రామల్లో ట్యాంకుల నిర్మాణమే పూర్తి కాలేదు. మొత్తం 210 ట్యాంకులకు కేవలం 112 ట్యాంకుల నిర్మాణమే ప్రారంబమయ్యాయి. ఇందులో కోన్ని పూర్తి కాగా, మిగిలినవి చివరి దశ నిర్మాణంలో ఉనాయి. ఇంకా 112 ట్యాంకుల నిర్మాణానికి పూనాదే పడలేదు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో చాలా గ్రామల్లో ప్రతిపాదించిన ట్యాంకుల నిర్మాణం చేపట్టడానికి కాంట్రాక్టార్లే ముందుకు రావడం లేదు. కొడంగల్ నియోజకవర్గంలో210 ట్యాంకలకు 112 ట్యాంకుల నిర్మాణం మాత్రమే ప్రగతిలో ఉన్నాయి. ప్రధానంగా ఆవాసాలకు మంచి నీటిని అందించాలి. మిషన్ భగీరథ నీళ్ల తమకు ఎప్పుడు అందుతాయెనాని కొండంగల్ నియోజకవర్గలోని ఆవాసా గ్రామలు,పలు తాండాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో కొడంగల్ మండలంలో మాత్రమే పనులు వేగంగా కొనాసాగుతున్నాయి.

కొన్ని గ్రామాలకైనా తాగునీళ్లు అందుతాయా..

2017 డిసెంబర్ చివరి నాటికే మీషన్ భగీరథ పనులు పూర్తి చేసి ఇంటింటికి నల్ల కనేక్షన్ ఇస్తామని ప్రభుత్వం పలు మార్లు ప్రకటించినా అది పూర్తి స్థాయిలో సాధ్యాంకాలేదు. 2017 డిసెంబర్ లేదా 2018 జనవరి తోలి దశలో కోన్ని గ్రామాలకైనా మంచి నీటిని అందిస్తామంది. కాని వాస్తవంగా కొడంగల్ నిమోజకవర్గంలోని గ్రామల్లో క్షేత్రస్థాయిలో పనులను పరిశిలిస్తే వచ్చే నేలలో కూడా కోన్ని గ్రామాలకు కూడా మంచి నీటిని అందించే పరిస్థితి లేదు. ట్యాంకుల నిర్మాణం అయినాచోట పైపులైన్లా పనులు పూర్తి కాలేదు. నియోజకవర్గంలో ఈ పథకం కింద గ్రామల్లో 1234 కి.మీటర్ల మేర పైపులైన్లు వేయలి. ట్యాంకుల నిర్మాణంతో పాటు పైపులైన్లా పనులు ప్రారంబం కాకపోవడంతో ఇప్పట్లో ఈ పనులు పూర్తి అయ్యేల కనిపించడంలేదు. అన్ని మండాలలో ఇదే పరిస్థితి నేలకోంది. ట్యాంకుల నిర్మాణం పైపులైన్లా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. అధికారులు మాత్రం వచ్చే జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని గడువు ఉన్నాట్టు చేపుతున్నారు. పనుల పూరోగతిని చూస్తే తోలి విడత గ్రామాలకు మంచినీటి సరఫర జూన్ తరువాత అందే అవకాశాలున్నాయి.

పనులు పురోగతిలో ఉన్నాయి

కొడంగల్ నియోజకవర్గంలో మీషన్ భగీరథ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులన్ని నాణ్యతతో జరుగుతున్నాయి. వచ్చే జూన్ నాటికి పనులు పూర్తి చేయ్యాలన్నాది లక్ష్యం. గుడువులోగా ఈ పనులన్ని పూర్తిచేస్తాం. గ్రామల్లో ట్యాంకుల నిర్మాణం, పైపులైన్లా పనులు రోజు చేస్తున్నారు. పనులపై ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తుండటంతో శరవేగంగా ముందుకు వేళ్తున్నాం.

24 గంటల కరెంట్ ఇవ్వడంతో రైతులు సంతోషం

వికారాబాద్ జనవరి 1 మనం న్యూస్ : 24 గంటల విద్యుత్ ఇవ్వడంతో గ్రామీణ రైతులకు ఎంతో మేలు చేశారని, ఒక్కపూట కరెంట్ కొరకు రాత్రింబవళ్లు నిద్ర లేకుండా ఎన్నో కష్టాలు పడవలసి వచ్చేదని రైతులు చెప్పారు. రాత్రివేళలో కరెంట్ శాఖతో ఎంతో మంది యువ రైతులు ప్రణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కరెంట లేనందున పంటలు ఎండిపోయిన సఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు కరెంట్ కష్టాలు తప్పిపోయాయని ఈ ప్రభుత్వం పంటలకు మద్దతు ధర ఇస్తే రైతులకు ఎంతో మేలు జరుతుందని రైతులు తెలిపారు. అవసరం ఉన్న మేరకు విద్యుత్‌ను వినియోగిస్తేనే ఎలాంటి ఇబ్బందులు ఉండవు అని తెలిపారు. ఇష్టానుసారంగా విద్యుత్ వినియోగిస్తే మాత్రం భూగర్భ జలాలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని వ్యవసాయదారులకు ప్రధాన జీవనాధారం వ్యవసాయం ఉన్న వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వం తీసుకున్న నిరంతర విద్యుత్ సరఫారా నిర్ణయం వరంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో 15 మండలల్లో 65 విధ్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. 220/132 కేవీ సబ్ స్టేషన్లు 2 ఉండగా, 132/33 కేవి సబ్ స్టేషన్లు 58, ఫీడర్లు 242 ఉన్నాయి. రోజు 90 నుంచి 95 మిలియన్ యూనిట్ల వరకు కరెంట్ వినియోగం కాగా నిరంతరం సరఫారాకు జిల్లాలో 24 గంటల పాటు కరెంట్ సరఫారా చేసేందుకు వీలుగా విద్యుత్ శాఖ అధికారులు కొత్తగా పలు విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణం వేగవంతం చేశారు. జిల్లాలో డిమాండ్‌కు అనుగునంగా విద్యుత్ సరఫార మెరుగుపరుచుకునేందుకు అధికారులు ప్రణాలికలు సిద్దం చేస్తున్నారు. సుమారు 484 కోట్లతో కొత్తగా 22 33/11 కేవి సబ్ స్టేషన్లు నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు, భూగర్భ జలాలు పెరిగినవి, అందువలన ఈ సంవత్సరం కొంత ఎక్కువ సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 35 వేల హెక్టార్లలో వివిధ పంటలు, ఎక్కువ వరి పంట సాగు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో రైతులు ఎక్కువగా బోర్లు, బావులుపై ఆదారపడి పంటలు సాగు చేస్తారు. పరిగి, కుల్కచర్ల, దోమ, బొంమ్‌రాస్‌పేట్, మండలాలలో ఎక్కువగా వరి పంటను సాగుచేస్తున్నట్లు రైతులు తెలిపారు.



పొలం సాగు చేస్తున్న రైతులు

కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన యువకులు



తాండూరుటౌన్,జనవరి 1 మనంన్యూస్ : 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గజానన బేకరి, గోల్డెన్ బేకరి, శ్రీమా బేకరి, క్వాలిటీ బేకరి, తదితర బేకరి దుకా ణాలలో కొనుగోలు చేసిన కేకలను యువకులు, ప్రజలు ఎంతో ఆనందోత్సవాల మధ్యన కేకలను కట్ చేసి స్వాగతం పలికా రు.తాండూరు పట్టణంలోని వివిధ బేకరి దుకాణాల ముందు, వైన్స్ షాపుల ముందు, మటన్ , చికెన్ షాపులన్నీ ప్రజలతో కిటకిటలాడాయి. ముఖ్యంగా గజానన బేకరి దుకాణంలో అన్ని రకాలైన కేక్‌లు, తదితర వాటిని విక్రయించడం ద్వారా ప్రజలను , యువతను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో, ఆనం దంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు. కేక్ కట్ చేసిన వారిలో జి .రమేష్, బి.వి.నరేష్ కుమార్, ఫసియుద్దిన్, సుధాకర్, నర్సిములు,తదితర యువకులు ఎంతో ఉత్సాహంలో పరవశించిపోయారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

వికారాబాద్ కోట్‌పల్లి జనవరి 1 మనం న్యూస్ : సోమవారం రోజున ముఖ్యమంత్రికి రాష్ట్ర యూత్ విభాగం ప్రధాన కార్యద ర్శి శుభప్రద్ పటేల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ ప్రధాన కార్యదర్శి శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం, 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫారా చేయడం వంటి పనులు రైతుల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూత్‌ను పటిష్టం చేసి పార్టి బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పడం జరిగింది.

గీతా కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు

కొడంగల్, జనవరి 01, మనం న్యూస్ : నూతన సంవత్సర క్యాలండర్‌ను గౌడ సంఘం అద్వర్యంలో తాలుక అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్ అవిష్కరించారు. సోమవారం నాడు మండల కేంద్రాంలోని కొడంగల్ గౌడ సంఘం తాలుక అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్ నివాసంలో నూతన సంవ టత్సర క్యాలండార్‌ను గౌడ సంఘం నాయకులు అవిష్ కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ సంఘం ఎదుర్కొ ంటున్నా సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాబయ్యగౌడ్, ఉపాధ్యాక్షుడు దత్తుగౌడ్, కార్యద ర్శులు సాయిల టుగౌడ్, శేఖర్‌గౌడ్, అశన్నగౌడ్, బగవ ంతుగౌడ్, వేంకటయ్యగౌడ్, రాకేష్ తదితరులు పాల్గోన్నారు.

అయప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

బషిరాబాద్ జనవరి 1 మనం న్యూస్ : సోమవారం నాడు బషిరాబాద్ యంపిపి ధ్వర్యంలో అయప్ప స్వాములకు అన్న దాన కార్యక్రమము నిర్వహించారు. మండల పరిధిలోని స్వాములకు కరుణ అజయ్ ప్రసాద్‌లు స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి మండల పరిధిలోని స్వాములందరు దర్శనంలో పాల్గొన్నారు.

గ్రామాలలో గ్రామ సభలు

బషిరాబాద్ జనవరి 1 మనం న్యూస్ : మండల పరిధిలోని 2వ తేది నుండి 5వ తేది వరకు గ్రామ సభ కార్యక్రమాలు జరుగుతాయి అని ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేది నాడు కాశింపూర్, మతన్ గౌడ్, నవల్గ, 3వ తేది ఇందర్ చెడ్, కార్వి చెడ్, మైల్వార్, 4వ తేది నాడు బషిరాబాద్, జివన్గి మంతటి నీళ్ళపల్లి, 5వ తేది నాడు దామర్ చెడ్, రెడ్డి ఘనాపూర్, పర్వత్ పల్లి గామాలలో గ్రామ సభలు జరుగుతాయి.

బాలింతలకు పండ్ల పంపిణీ

తాండూర్,జనవరి01, మనం న్యూస్ : నూతన సంవత్సరం పురస్కరించుకుని పోలీసులు జిల్లాస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. తాండూర్ పట్టణంలోని జిల్లాస్పత్రిలో ఉన్న బాలింతలకు డిఎస్‌పి రామచంద్రుడు, సిఐలు ప్రతాపలింగం, సైదిరెడ్డిలతో కలసి సోమవారం కొత్త సంవత్సరం మొదటి దినం కావడంతో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు డాక్టర్‌లు కూడా పాల్గొన్నారు.

వీరశైవ యువదళ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తాండూరు టౌన్,జనవరి 1 మనం న్యూస్ : వీరశైవ యువదల్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు.పట్టణంలోని శ్రీబావిగి భద్రేశ్వర దేవాలయంలో నిర్వహించారు.వీరశైవ యువదళ్ అధ్యక్షులు పి.ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అమిత్,సమాజం పెద్దలు శాంతకుమార్, రవికుమార్, సందీప్, గుండప్పలు తదితరులు పాల్గొన్నారు.

ఎజి ఇమానియల్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

తాండూరు టౌన్, జనవరి 1 మనం న్యూస్ : పట్టణంలోని గ్రీన్‌సిటీ రోడ్డు మాణిక్‌నగర్, ఎజి ఇమానియల్ చర్చి లో పాస్టర్ లక్ష్మన్ పాల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకన్నారు.అందులో క్రైస్తవులు సంబరాలు, ఆట పాటలతో అలరించారు.2017 జనవరి నుంచి నూతన సంవత్సరం 2018 లో అడుగు పెట్టడం ఎంతో సంతోషదాయకమని అన్నారు.నూతన సంవత్సరం 2018 ప్రారంభంకావడంతో ఆదివారం రాత్రి నుంచి చిన్నారులు , పెద్దలతో పాటు యువత ఎంతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ గడిపారు. గడిచిన 2017లో మిగిలిన అనుభూతులతో నూతన సంవత్సరంలో అందరు సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా పాస్టర్‌లు లక్ష్మన్‌పాల్, గోపి ఆధ్వర్యంలో కేట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యం సుధాకర్, నందు, ఉదయ్‌కిరణ్, డి.సుధాకర్, ప్రసాద్, తిరుపతయ్య, మారెపల్లి గ్రామస్తులు, గోపాల్‌పూర్ గ్రామస్తులు, పెద్దేముల్ చెందిన పలువురు పాల్గొన్నారు.

మౌలాలి కమాన్ చెంత.. చింత

- కానరాని ట్రాఫిక్ సిగ్నల్స్, హెచ్చరిక బోర్డులు
- గడ్డర్‌లను ఢీ కొంటున్న వాహనాలు
- అనునిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య
- వాహన చోదకులు, ప్రయాణీకుల ఇక్కట్లు
- పరిష్కారం మార్గం కోసం ఎదురుచూపులు

మేడ్చల్ ప్రతినిధి (మనంన్యూస్) : ఇది గ్రేటర్‌లో అత్యంత ప్రసిద్ధి గాంచిన ప్రాంతమిది. దేశ, విదేశాలకు చెందిన ఎందరో భక్తులు, పర్యాట కులు సందర్శనకు వచ్చే ప్రాంతమిది. చారిత్రాత్మకమైన హజ్రత్‌అలీ దర్గా(మౌలాలి గుట్ట) ఇక్కడే ఉంది. శతాబ్దాల కాలం నాటి కట్టడాలకు నిలయంగా ఉన్న మౌలాలి ప్రాంతం గ్రేటర్ లో ఉన్నప్పటికి నేటికి వెనుక బడి ఉందనే చెప్పాలి. పాలకులు మారుతున్నా, అధికారులు ,ప్రముఖులు వచ్చి పోతున్నా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదంటే అతిశయోక్తి కాదు. దీనికి చక్కని ఉదాహారణ... సుప్రసిద్ధ చరిత్ర కలిగి ఉన్న మౌలాలి కమాన్. మౌలాలి గుట్టకు వచ్చే వారికి స్వాగత చిహ్నమే... ఈ ''మౌలాలి కమాన్ ''. అలాంటి చారిత్రాత్మక కమాన్ మార్గం, ప్రాంతం ఎలా ఉండాలి..? ఎంత అభివృద్ధి చెందాలి.. ఎంత సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోవాలి....? కోట్లు వెచ్చిస్తు న్నాం... కమాన్ మార్గం విస్తరిస్తాం.. రోడ్డు అభివృద్ధి చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప సంవత్స రాలు గడుస్తున్నా ఆచరణలో ఎలాంటి పురోగతి లేదు. అభివృద్ధి జాడ కానరాదు ఇక్కడ. గత పాలకుల నిర్లక్ష్యా నికి గురైన మౌలాలి ప్రాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అయినా అభివృద్ధికి నోచుకుం టుంద ని ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు.



గడ్డర్‌లను ఢీకొంటున్న వాహనాలు (ఫైల్‌ఫొటో)

ఆర్టీసీ బస్సులు లేవి?

పదేళ్ల క్రితం ఓ గుర్తు తెలియని వాహనాలు రెండు పర్యాయాలు కమాన్ ఢీ కొట్టడంతో ఇది కాస్త దెబ్బ తింది. అప్పట్లో స్థానికులు అభ్యర్థన, కోర్టు ఉత్తర్వుల మేరకు కమాన్‌కు మరమ్మతులు పూర్తి చేశారు, అయితే మౌలాలి కమాన్ పరిరక్షణలో భాగంగా గడ్డర్లు ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిషేదిం చారు. దీంతో ఈ ప్రాంతం కళ తప్పిపోయింది. అభి వృద్ధికి అమడ దూరంలో నిలిచిపోయింది మౌలాలి ప్రాంతం.. ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేక విద్యార్థులు, వృ ద్ధులు, మహిళలు నేటికి అష్ట కష్టాలు పడుతున్నారు. అయినా పట్టించుకునే నాథుడే లేడు. ప్రతి ఎన్నికల సమ యంలో పోటీ పడే అభ్యర్థులు మౌలాలికి ఆర్టీసీ బస్సు తెప్పిస్తామంటారు. ఆర్టీసీ బస్సులు సమస్యలు పత్రికల్లో వెలుగ చూసిన వెంటనే స్థానిక నాయకులు అధికారులను కలుస్తారు.. రప్పిస్తారు... తామే బస్సును కమాన్ వద్దకు రప్పించాం అంటూ పూలదండలతో సత్కారాలు చేసుకొంటారు. తీరా ఒకే ఒక్క రోజు.. ఒక ట్రిప్పు బస్సు నడుస్తుంది. తరువాత ఇక ఆర్టీసీ బస్సు నడవదు... రాదు. తరువాత జనం గోడు ఎవరూ పట్టించుకోరూ.. ప్రయాణీకుల కష్టాలు తీర్చే వారండరూ అని స్థానికంగా స్థానికులు విమర్శలు



పైప్‌లైన్ పనులు పూర్తి చేశారు... ప్యాచ్‌వర్క్ మరిచారు

మౌలాలి కమాన్ బస్టాప్ నుండి బాగ్ హైదర్‌నగర్ వరకు తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. దీని కోసం రోడ్డు తవ్వి పోశారు. పైప్ లైన్ పనులు పూర్తయి రెండు నెలలు దాటింది. అయినా సదరు కాం ట్రాక్టర్ తన పని పూర్తి అయితే చాలు అన్న రీతిలో వ్యవహ రించి ఈ రోడ్డు లెవలింగ్ చేయ కుండా వెళ్లిపోయారు. పైప్‌లైన్ పనులు పూర్తయి నెలలు గడిచిన ప్పటికీ ఈ రోడ్డు ప్యాచ్‌వర్క్‌తో వెంటనే పునరు ద్దరించకపోవడం వల్ల కాంట్రా క్టర్ నిర్లక్ష్యం, అధికారుల జాప్యం, ప్రజా ప్రతినిధులు పట్టించు కోకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం తీసిన గోతులు సక్రమంగా పూడ్చక పోవడం, పూడ్చిన చోట ప్యాచ్ వర్క్ పూర్తి చేయక జాప్యం చేస్తుండటంతో స్దానికు లు, ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై అటు మల్కాజిగిరి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులకు, జలమండలి అధికారులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రతి నిధులు సైతం ప్రజల ఇబ్బందులు పట్టించు కోవడం లేదని స్థానికులు, వాహన దారులు ఆవేదన వ్యక్తం చేశారు.


ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

మౌలాలి కమాన్ ఎగువ ప్రాంతాలైన ఎస్‌పీనగర్, ఎంజె కాలనీ, చందాబాగ్, గాయత్రీనగర్, బోరబండ, గాం ధీ నగర్, ఏఎస్‌రావునగర్, ఈసిఐ ఎల్, కుషాయిగూడ, ఇటు తార్నాక, లాలా పేట, ఆనంద్‌బాగ్, మల్కా జిగిరి తదితర ప్రాంతాలకు చెందిన వాహనదారులు తమ గమ్యమస్దానాల చేరడా నికి ఈ కమాన్ మార్గానే ఆశ్రయిస్తుంటారు. ఈ మార్గం లోనే వాహన దారులు ఎక్కువగా రాక పోకలు సాగి స్తుంటారు. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం, రోడ్డు ఇరుకుగా ఉండటంతో అనునిత్యం, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళలోనూ, ట్రాఫిక్ పోలీస్ లంచ్ టమ్‌కు వెళ్లిన సమయంలోనూ ఇక్కడ ట్రాఫిక్ సమ స్యలు ఉత్పన్నమవుతుంటాయి. అయితే కమాన్ సమీ పంలోని బాగ్ హైద్‌నగర్ మార్గం వద్ద గత రెండు నెలల క్రితం ఈ ప్రధాన రహదారిని పైప్ లైన్‌ల ఏర్పాటు కోసం తవ్వి పోశారు. పైప్ లైన్ పనులు పూర్తి చేసిన తరువాత దీని మరమ్మత్తు విషయాన్ని అధికారులు మరచి పోవడంతో ఈ ప్రాంతం నుంచి ప్రయాణించే వారు గోతులు, కంకర తేలిన మట్టి రోడ్డుపై వాహనాలు అదుపు తప్పి కింద పడి ప్రమాదానికి గురవుతున్నారు.



అదుపు తప్పి పడిపోతున్న వాహనదారులు

అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం



మౌలాలి ప్రాంతానికి ఆర్టీసీ బస్సులు లేక ఇబ్బందులు పడు తున్నాం. నిరాహార దీక్షలు చేశాం. ఏళ్ల తరబడి బస్సు సౌకర్యం లేదు. గ్రేటర్‌లో ఉన్నామా.. జంగిల్‌లో ఉన్నామా..? మెట్రో రైలు నడపడంతో నష్టాలు వస్తా యని భావించిన అధికారులు, గ్రేటర్‌లోని అంతర్గత కాలనీలకు బస్సులు నడుపుతామని అధికారులు చెబుతున్నారు. ఇకనైనా కమాన్ బస్టాప్ నుండి బస్సులు నడిపాలి. కమాన్ రోడ్డు ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని మల్కాజిగిరి సర్కిల్ ఈఈ అనిల్ రాజు కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసి రెండు నెలలవుతుంది.

ఇమ్మాద్ మక్‌సూషీ, సామాజిక సేవా కార్యకర్త

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



గడ్డర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్, హెచ్చరిక బోర్డులు లేవు. దీని కారణంగానే వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నడిపే వారు గడ్డర్ దగ్గరికి వచ్చేంత వరకు ఇక్కడ గడ్డర్ ఉన్నట్లు కూడా వారికి తెలియడం లేదు. ఇరు వైపులా ట్రాఫిక్ సిగ్నల్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి. అదే విధంగా ఆర్టీసీ బస్సులు లేవు. కనీస సెట్విన్ బస్సులు నడిపితే మాకందరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇకనైనా కమాన్ రోడ్డు ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలి.

తఖీబాయ్, స్థానిక వ్యాపారి, మౌలాలి

ఇంద్రాహిల్స్ డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే సమీక్ష



కూకట్‌పల్లి, జనవరి 1, మనం న్యూస్: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్‌లో తీవ్ర రూపం దాల్చిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. సమస్య గురించి తెలుసుకున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి బస్తీవాసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తమ ఇళ్ల పక్కన జరుగుతున్న డ్రైనేజీ పనుల కారణం గా తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బస్తీవాసులు ఎమ్మెల్యే, కార్పొరేటర్ దష్టికి తీసుకు వచ్చారు. పనులను వెంటనే ఆపేయాలని వారు కోరారు. సమస్యను పూర్తిగా తెలుసుకున్న ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైనేజీ పనులను ఆపటం ఎంతవరకు సాధ్యమో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. వార్డు కమిటీ సభ్యులు రాజు, అనురాధ పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరిన టీడీపీ నాయకులు

కెపిహెచ్‌బికాలనీ, జనవరి 1, మనం న్యూస్ : బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్‌కు చెందిన టీడీపీ నాయకుడు, పారిశ్రామికవేత్త గౌరారం నర్సింగ రావు తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. స్థానిక కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి సమ క్షంలో వారు టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని పార్టీల నాయకులు టీఆర్‌ఎస్ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ప్రభా కర్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, జిల్లా గోపాల్, కర్క పెంటయ్య, ఐలయ్య, విజయ్, అశోక్, ప్రభాకర్, ఇ.అశోక్, జి.శ్రీని వాస్, యు.కష్ణ, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, పంచగంగే శ్వర్, నరేంద్ర, సోమలింగం, బి.నరేంద్ర, సి.బాబు, గోపా లరత్నం, ఇ.విశ్వనాథ్, లక్ష్మీబాయి, దేవి పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని చిత్తా రమ్మ బస్తీలో డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశా రు. స్థానిక కార్పొరేటర్ కావ్యరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుడు పి.హరీష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విజయ్, లక్ష్మి, జగదేవి, ఇజాజ్, ఫరీద్, బాబూరావు, వెంకట్‌రావు, వినోద్, రవి కుమార్, తలారి రాము, బుచ్చి రాములు, ఖాజాపాషా, యు.కష్ణ, నారాయణరెడ్డి, నరేంద్ర పాల్గొన్నారు.

ప్రగతి భవన్‌లో కొత్త సంబురం

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సోమవారం ముఖ్య మంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు





సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



.... మంత్రి తలసాని శ్రీనివాస్



.... మంత్రి జూపల్లి కృష్ణరావు



.... మహేందర్‌రెడ్డి

10
మనం మార్గం
మంగళవారం
2 | జనవరి
2018
www.manamnews.com

తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
   1) స్టాలిన్ 2) లెనిన్
   3) మావోసేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
   1) గురు తేజ్‌బహదూర్
   2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
   4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
   1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
   2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
   3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
   4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1881 2) 1882
   3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
   1) 1752 2) 1754
   3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
   1) బసవరాజు అప్పారావు
   2) వెలగా వెంకటప్పయ్య
   3) రావిచెట్టు రంగారావు
   4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
   1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
   2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
   3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
   4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
   1) మాదాల వీరభద్రరావు
   2) చిలుకూరి వీరభద్రరావు
   3) న్యాయపతి రాఘవరావు
   4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1908 2) 1910
   3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
    1) 1858 2) 1859
    3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
    1) తెనాలి 2) నూజివీడు
    3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
    1) అహ్మదాబాద్ 2) చంపారన్
    3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
    1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
    3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
    4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఖిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
    1) సామ్ బిసాయ్ 2) సేవారాం
    3) చిత్తూర్‌సింగ్ 4) కన్ను
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
    1) పుణె 2) నాగ్‌పూర్
    3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
    1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
    3) డ్యూక్ ఆఫ్ కానాట్
    4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
    1) 1928 మార్చి 23
    2) 1928 ఏప్రిల్ 16
    3) 1929 సెప్టెంబర్ 13
    4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
    1) మినూమసానీ
    2) జయప్రకాశ్ నారాయణ్
    3) అచ్యుత్ పట్వర్ధన్
    4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
    1) పొణకా కనకమ్మ
    2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
    3) డొక్క సీతమ్మ
    4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రాజేంద్ర సింహ్‌జీ - ఆపరేషన్ పోలో
    2) బట్లర్ కమిటీ - 1927
    3) సూర్యసేన్ - మాస్టర్ దా
    4) పైవన్నీ సరైనవే
21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
    1) 1601 2) 1602
    3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరవేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
    1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
    3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగేలీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
    1) రెండో అక్బర్ 2) షా ఆలం
    3) మహ్మద్ షా
    4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
    1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
    3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
    4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

హిస్టరీ

    1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
    3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
    1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
    1) పొణకా కనకమ్మ
    2) భారతీదేవి రంగా
    3) దువ్వూరి సుబ్బమ్మ
    4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
    1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
    2) రామకృష్ణ మిషన్ - బేలూరు
    3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
    4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
    1) డబ్ల్యూసీ బెనర్జీ
    2) మదన్‌మోహన్ మాలవ్య
    3) విఠల్‌బాయ్ పటేల్
    4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
    1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
    3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
    1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
    1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
    2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
    3) అల్లూరి సీతారామరాజు మరణం
    4) క్రిప్స్ రాయబారం
33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
    1) లాలాలజపతిరాయ్
    2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
    1) 1910 2) 1911
    3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
    1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
    2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
    4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
    1) విఠలాలయం 2) పద్మమహల్
    3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
    1) శాంతిస్వరూప్ భట్నాగర్
    2) జమ్నాలాల్ బజాజ్
    3) ప్రఫుల్ల చంద్రరాయ్
    4) అశుతోష్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
    1) నికోలాయ్ మనుక్సి
    2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
    4) నికోలోకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
    1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
    2) జాతీయ సమైక్యత దినోత్సవం
    3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
    4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
    1) బాలగంగాధర్ తిలక్
    2) మహాదేవ గోవింద రనడే
    3) డబ్ల్యూసీ బెనర్జీ
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
    1) కాశీనాథుని నాగేశ్వరరావు
    2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
    3) రాయప్రోలు సుబ్బారావు
    4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
    1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
    3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    4) కార్నేలియా సొరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
    1) 1946 ఆగస్టు 18
    2) 1945 అక్టోబర్ 18
    3) 1945 ఆగస్టు 18
    4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
    1) మద్రాస్ 2) బెంగళూరు
    3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1939 2) 1941
    3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
    1) యోగా దినోత్సవం
    2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
    3) కార్మిక దినోత్సవం
    4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
    1) బిపిన్ చంద్రపాల్
    2) బాలగంగాధర్ తిలక్
    3) లాలాలజపతిరాయ్
    4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజెంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
    1) విలియం పామర్ 2) హెన్రీ రస్సెల్
    3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
    1) 1946 జూలై 4
    2) 1946 ఆగస్టు 14
    3) 1946 సెప్టెంబర్ 16
    4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
    1) బనియా 2) తలవరి
    3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు రాసిందెవరు?
    1) రావి నారాయణరెడ్డి
    2) చండ్ర రాజేశ్వరరావు
    3) పుచ్చలపల్లి సుందరయ్య
    4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
    1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
    3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
    1) వరంగల్ జైలు
    2) మామునూర్ జైలు
    3) నిజామాబాద్ జైలు
    4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
    1) మీర్ మహబూబ్ అలీఖాన్
    2) సికిందర్ జా
    3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
    4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
    1) 1901 2) 1902
    3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1; 6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3; 11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1; 16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4; 21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3; 26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4; 31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4; 36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4; 41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1; 46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4; 51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

బ్రెష్ దివ్యాంగుల పాఠశాలకు బియ్యం, నూతన వస్త్రాల వితరణ

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం పట్టణంలో శాంతి నగర్ కాలనీలో ఉన్న బ్రెష్ దివ్యాంగుల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు భద్రాచల వాసులు రజనీటాప్ రాము నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 5 క్వింటాళ్ళ బియ్యం, నూతన వములు పంపిణి చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపూడి రాము మాట్లాడుతూ కుటుంబ సమేతంగా దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన పాకాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తాళ్ళపూడి రాముని అబినందించారు. తన వంతుగా బ్రెష్ యాజమాన్యానికి రూ. 25,000ను అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైడ్ ఆర్‌బి ఈఈ ఎ రామక్రిష్ణ రూ.5000, జియర్‌మఠం జి వెంకటాచారి రూ.5000, టిఎస్ఆర్‌టిసి డిఎం ఎన్ నర్సింహ రూ.5000, ఐటిసి కాంట్రాక్టర్ టివి చంద్రశేఖర్ రూ.10,000, భగవాన్ స్వీట్స్ అదినేత బి శంకర్ 20కుర్చీలు విరాళంగా ప్రకటించారు. జలగం చంద్రశేఖర్ 2క్వింటాల బియ్యం విరాళంగా ప్రకటించారు. తదనంతరం బ్రెష్ దివ్యాంగుల పాఠశాల యాజమాన్యం కె అనీల్ క్రాంతి దంపతులు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన అతిధులు, దాతలు, రాము కుటుంబ సభ్యులు, అందరికి వారిచ్చిన విరాళాలు సహాయ సహాకారాలు ధన్యవాదాలు తెలియజేశారు.

గడ్డం మహాలక్ష్మి ప్రథమ వర్ధంతి సభ

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం స్థానిక రాజుపేట కాలనీ సెంటర్లో గడ్డం మహాలక్ష్మి ప్రదమ వర్ధంతి సభ నాదెళ్ళ లీలావతి అధ్యక్షతన సోమవారం జరిగింది. సిపిఎం నాయకులు మహాలక్ష్మి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఎజె రమేష్ మాట్లాడుతూ గడ్డం మహాలక్ష్మి అదర్శజీవి అని ఆమె ఆశయ సాధనకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు. మహిళ సమస్యలు పరిష్కరించి, పేదరికం లేని సమాజం రావాలని ఆమె కృషి చేసిందన్నారు. ఆమె సిపిఎం పార్టీ పట్ల అమితమైన విశ్వాసంతో పని చేశారని, తమ కుమారుడైన గడ్డం స్వామిని పూర్తి స్థాయి కార్యకర్తగా పార్టీకి అందించానన్నారు. మహిళలకు రక్షణ కల్పించి, వారి హక్కులు కాపాడి ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించడమే మనం ఆమెకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్‌బాబు, డి సీతాలక్ష్మి, యు జ్యోతి, ఐ కొండలరావు, సున్నం గంగ, ఎం ఝాన్సీ, గడ్డం స్వామి, తూర్పు గోదావరి జిల్లా నాయకులు స్వరూప, రామక్రిష్ణ, ధర్మారావు, సుధాకర్,క్రిష్ణార్జున్‌రావు పాల్గొన్నారు.

నడికుడి పంచాయితీలో మద్యం నిషేదం

దుమ్ముగూడెం, జనవరి1, మనం న్యూస్: మండల పరిధిలోని నడికుడి గ్రామంలో సోమవారం పంచాయితీ సర్పంచ్ సోడెరాముడు, గ్రామస్తులు కలిసి సోమవారం గ్రామపంచాయితీ పరిధిలో ఎవరైనా మందు అమ్మితే (గుడుంబా, లిక్కర్) గ్రామతీర్మానం ప్రకారం 20వేల రూపాయిల జరిమానా విధిస్తామన్నారు. మద్యం వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వీటిని తాగి అనేక మంది చనిపోతున్నారని వీటని నివారించడానికి ఏకైక మార్గం మందు నిషేధం అని సర్పంచ్ అన్నారు. మధ్యానికి భానిసై యువకులు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మద్యం మత్తులో క్షణికావేశంలో ఘర్షణలకు దిగుతూ పల్లెల్లో ప్రశాంత వాతావరణాన్ని చెడకొడుతున్నారన్నారు. వీటినన్నిటిని పరిశీలించి గ్రామంలో మద్యం నిషేధించాలని తీర్మానం చేసామన్నారు.

మహిళలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఐద్వా

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం ఐద్వా పట్టణ కమిటి ఆధ్వర్యంలో సోమవారం మహిళలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్స్ పంచారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మర్లపాటి రేణుక మాట్లాడుతూ 2017సంవత్సరంలో మహిళలపై హింస, దాడులు బాగా జరిగాయని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, 2018లో ఎటువంటి సమస్యలు లేకుండా మహిళలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో సగ బాగంగా ఉన్న మహిళలకు కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించి, 2018సంవత్సరం మహిళా బిల్లు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ప్రజా పరిపాలనలో మహిళల బాగస్వామ్యం పెంచాలని, మహిళలకు రక్షణ కల్పించి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు నాదెళ్ళ లీలావతి, డి సీతాలక్ష్మి, టౌన్ అధ్యక్షురాలు యు జ్యోతి, ఎస్‌కె చోటమ్మ, గుమ్మడి స్వరూప, జి సత్యవతి, పి లక్షికాంత, ఎస్ సీత, కాక రమణ, బి సీతమ్మ దితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించాం : సీజీయం



సమావేశంలో మాట్లాడుతున్న సీజీయం చిలుకూరి నర్సింహరావు

మణుగూరు, జనవరి 1, మనం న్యూస్ : మణుగూరు ఏరియా ఏప్రిల్ 2017 నుండి డిసెంబరు 31 వరకు 47 లక్షల 25 వేల 6వందల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉండగా లక్ష్యాన్ని అధిగమించి 48 లక్షల 82 వేల 809 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు మణుగూరు సీజీయం చిలుకూరి నర్సింహరావు తెలిపారు. సోమవారం జీయం ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు వచ్చినందున కార్మికులు నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. అధేవిధంగా రవాణాలో మణుగూరు ఏరియా ముందుందని 40 లక్షల టన్నుల బొగ్గును ఇక్కడి నుండి రవాణా చేసామన్నారు. మణుగూరు ఓసీలో ఓబీ వెలికితీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఓబి కాంట్రాక్టర్ల సహకారం సంస్థకు ఎంతో అవసరమన్నరు. ఓసీ4 విస్తరణలో 35 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉండగా వార్షిక ఉత్పత్తి 3.5 మిలియన్ టన్నుల లక్ష్యంతో ఈ సంవత్సరం ఓబీ వెలికి తీసేందుకు టెండరు ప్రక్రియ పూరైందని కాంట్రాక్టర్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు . అధేవిధంగా ఓసీ4 గని మూలంగా గాంధీనగర్ వాసులు ఎదుర్కోంటున్న సమస్యలకు త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీయం సురేష్ పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, ప్రాజెక్ట్ ఆఫీసర్ లలిత్‌కుమార్, అన్ని విభాగాల అధికారులు పాల్గోన్నారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు



ములకలపల్లి, జనవరి 1 మనం న్యూస్ : ములకలపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు అంబరాన్నంటాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం భక్తులు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని ఆలయాలకు చేరుకుని తమ తమ ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి తమ ఇళ్ళ ముంగిట రంగురంగుల ముగ్గులు వేస్తూ అందులో 2018కి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గులు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరం తొలిరోజు ఆలయాల్లో భక్తుల సందడి కనిపించింది. పిల్లలు, యువతీ, యువకులు మిఠాయిలు, చాక్లెట్లను పంచుకోవడంతో పాటు కేక్‌లను కట్‌చేసి ఒకరినొకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపి వేడుకలను అంబరాన్నంటించారు. ఈ వేడుకల్లో చిన్నారులు రెట్టించిన ఉత్సాహంతో వేడుకల్లో పాల్గొన్నారు.



అశ్వారావుపేట సిఐగా అబ్బయ్య



సిఐగా భాధ్యతలు తీసుకుంటున్న దృశ్యం

అశ్వారావుపేట రూరల్, జనవరి1, మనం న్యూస్ : అశ్వారావుపేట సిఐగా అబ్బయ్య సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ ఇక్కడ సిఐగా పనిచేసిన రవికుమార్ నుండి భాధ్యతలు స్వీకరించారు. 2నెలల క్రితం జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా భద్రాచలం ట్రాఫిక్ నుండి అశ్వరావుపేట యస్సైగా వచ్చారు. కొద్దిరోజుల క్రితం జరిగిన సిఐ పదోన్నతల్లో అబ్బయ్యకు పదోన్నతి రావడంతో ఇక్కడే సిఐగా నియమిస్తూ వరంగల్ రేంజ్ ఐజి ఉత్తర్వులు జారీచేసారు. సిఐ అబ్బయ్య గతంతో పనిచేసిన ప్రాంతాల్లో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో ఆయన సమర్ధత చెప్పుకోదగ్గది.మ అందరితో కలుపుగోలు తనంగా ఉంటూ సౌమ్యుడనే పేరు తెచ్చుకున్నారు. విధి నిర్వహణలో రాజీపడని మనస్తత్వం, అంకిత భావం కలిగిన వ్యక్తి అవడంతో అశ్వారావుపేట సర్కిల్‌లో నేరాలు, రౌడీయిజం, అసాంఘిక కార్యక్రమాలు తగ్గిపోయే అవకాశం ఉంది. సిఐగా భాధ్యతలు తీసుకున్న అనంతరం అయన విలేకర్లతో మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, మహిళలపై దాదులను అరికడతామని ఎవరైనా అసాంఘిక కార్యక్రవమాలకు పాల్పడినా ప్రోత్సహించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ యువత చెడుమార్గంలో పయనించకుండా చూస్తామన్నారు.

రామయ్యకు విరాళాలు

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంనకు నూతన సంవత్సరం సందర్భంగా దాతలు భద్రాచలం వాస్తవ్యులు జి వెంకట సత్యనారాయణ, సాయిలక్మి కుమారి దంపతులు శాశ్వత అన్నదానం నిమిత్తం రూ.51,116 లను ఆలయ ఎఈఓ శ్రావణ్ కుమార్‌కు అందించారు. అలాగే భద్రాచల వాస్తవ్యులు బ్రహ్మదేవర విజయ్ కుమార్, కస్తూరి దంపతులు స్వామి వారికి 3 ఏనుగు బొమ్మలతో సహా 800 గ్రాముల వెండి తాంబూళం పళ్ళెం వితరణగా ఆలయ ఎఈఓ శ్రావణ్ కుమార్‌కు అందించారు.



వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

సత్తుపల్లి జనవరి 01 మనం న్యూస్;వాసవి క్లబ్ నూతన కమిటిని సోమవారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎన్నుకున్నారు సత్తుపల్లి గ్రేటర్ వాసవి క్లబ్ కమిటి నూతన అద్యక్షుడిగా సోమిశెట్టి శ్రీదర్,న్యాయవాది, కార్యదర్శిగా పోకూరి కృష్ణప్రసాద్,కోశాదికారిగా మల్లూరి మోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి 2017 అద్యక్షులు కొత్తూరు రాజేశ్వరరావు,సెక్రెటరి మామిడి శ్రీనివాసరావు,మున్సిపల్ వైస్‌చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వాసవి క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంగిశెట్టి జగదీష్,రీజినల్ చైర్మన్ కోత్తూరు కోటేశ్వరరావు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు నడిపల్లి లక్ష్మీనారాయణ, గుండు ఉమామహేశ్వరరావు,గుండు శ్రీనివాసరావు,సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అద్యక్షులు చిట్లూరి గుప్తా,సన్నీ,వరప్రసాద్, దమ్మపేట పుర ప్రముకులు ధర యుగంధర్,రుద్రాక్షపల్లి వాసవి క్లబ్ బాద్యులు,సత్తుపల్లి వాసవి సభ్యులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గోన్నారు

నెలలు గడుస్తున్నా పూర్తికాని మురుగు కాలువల నిర్మాణాలు

కోట్‌పల్లి జనవరి 1 మనం న్యూస్ : కోట్‌పల్లి మండల కేంద్రంలో మురుగు కాలువల మరమత్తులు, కొత్త మురుగు కాలువలు నిర్మాణం గురించి కాలువలు తీసారు. కాని నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తి కాకపోవడంతో రోడ్డుపైన వెళ్లే వాహనాదారులకు ప్రయాణికులకు చాలా ఇబ్బంది కరంగా మారిందని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేశారు. కాలువలే తీసినప్పుడు త్రాగునీటి పైపులు పగిలిపోవడం వల్ల బిసి కాలనీలో నీళ్ళకు ఇబ్బంది ఏర్పండిందని కాలనీ వాసులు తెలిపారు. కావున అధికారలు ఇప్పటికైనా స్పందించి మురుగు కాలువల నిర్మాణాలు వేగవంతం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయం గురించి గ్రామ సర్పంచ్ నిర్మలమ్మలను అడుగగా లేబర్ మరియు ఇసుక కొరత వలన నిర్మణం ఆలస్యం జరిగిందని, వీలైనంత తొందరగా పూర్తి చేస్తామని చెప్పారు.



రోడ్డుకు అడ్డంగా తీసిన మురుగు కాలువ

దొమ్మర పోచంపల్లి క్యాలెండర్ ఆవిష్కరించిన కూన



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల, జనవరి 1, మనం న్యూస్ : దొమ్మర పోచంపల్లి గ్రామ పంచాయితీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అవిష్కరించారు. సోమవారం షాపూర్‌నగర్‌లో గ్రామ సర్పంచ్ రాముగౌడ్ రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన అవిష్కరించి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌యాదవ్, సాయియాదవ్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో అయ్యప్ప మహా పడిపూజ



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న హరీష్‌రెడ్డి

బాలాజీనగర్, జనవరి 1, మనం న్యూస్ : బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ మూడో రోడ్డులో సోమవారం గడ్డం శ్రీను ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పన్నాల హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. గణపతి గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, తిరుపతి గురుస్వామి, సాయిగురుస్వామి పాల్గొన్నారు.

నూతన ఉత్తేజంతో యువత ముందుకు సాగాలి



కేక్ కట్ చేస్తున్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జనవరి 1, మనం న్యూస్ : కాంగ్రెస్ కార్యకర్తలు నూతన ఉత్తేజంతో ముందుకు వెళ్లాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో వివిధ ప్రాంతాల నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల నాయకులు వచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మినారయణ, బొబ్బ ప్రసాద్, రమణ, గడ్డం రాజేందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

అనాథ పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు



అనాథ పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న పోలీస్ సిబ్బంది

వికారాబాద్ టౌన్ జనవరి 1 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా ఎస్పి టి. అన్నపూర్ణ ఆదేశానుసారంగా జిల్లా పోలీస్ అధికారులు కమ్యునిటి పోలిసింగ్‌లో భాగంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వారి వారి పరిధిలలోని బస్‌స్టాండ్‌లలో ప్రయాణికులతో, ఆనాధ ఆశ్రమాలలో, అనాధ పిల్లలకు స్వీట్స్, షూ ఇచ్చి, హాస్పిటల్‌లలో ఉన్నటువంటి పేషెంట్‌లతో శిశు గృహాలలో చిన్నపిల్లలతో మరియు వృద్ధాశ్రమలల్లో వృద్దులకు చలికి దప్పట్లు ఇచ్చి వారితో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.



కూకట్‌పల్లి బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వాహకులు సోమవారం మాజీ కార్పొరేటర్, కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకుడు జి.వెంగళరావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మూసాపేట అంబేద్కర్‌నగర్‌కు చెందిన నర్సింగరావు, భాస్కర్, రాజు, కష్ణ, సురేస్, తిశూలం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కూకట్‌పల్లి, మనం న్యూస్



కొత్త సంవత్సరం సందర్భంగా తెలంగాణా ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావును కూకట్‌పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మొగుడంపల్లి కిరణ్‌కుమార్‌గుప్త సోమవారం సిఎం క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

బాలానగర్, మనం న్యూస్

జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



వికారాబాద్ టౌన్ జనవరి 1 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సంధర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులు జిల్లా ఎస్పి టి.అన్నపూర్ణని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ఎస్పి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు మరియు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసినారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నందు శాంతి భద్రతలు నియంత్రిస్తూ ప్రజలకు మరింత చేరువకావాలని, ఫ్రైండ్లీ పోలీసింగ్ మరియు కమ్యునిటి పోలీసింగ్‌లో అధికారులు ప్రజలను భాగం చేయాలని తెల్పినారు. జిల్లా ఎస్పి పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు వికారాబాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ మండల నాయకులు



కోట్‌పల్లి జనవరి 1 మనం న్యూస్ : కోట్‌పల్లి మండల కేంద్ర టిఆర్ఎస్ నాయకులు సోమవారం ఉదయం మంత్రి మహెందర్ రెడ్డిని కలిసి మండల టిఆర్ఎస్ పార్టి అధ్యాక్షులు కొత్తపల్లి లింగయ్య, ఉపాధ్యాక్షులు సత్యం, ప్రధాన కార్యదర్శి కావలి వెంకట్, ఒగులాపూర్ రాములు, మానిక్ రెడ్డి వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కావలి వెంకట్ మాట్లాడుతూ మండలంలో టీఆర్ఎస్ పార్టి బలోపేతం కొరకు అందరం కలిసి కట్టుగా పనిచేస్తామని చెప్పారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున మండలం లోని కార్యకర్తలందరు పార్టి గెలుపుకోసం కష్టపడాలని చెప్పారు.



కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఎస్.కె.అబీద్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పోచారంను కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు లింగ స్వామి, టిఆర్ఎస్ నాయకులు శివ, ఈశ్వరయ్య, సత్తెం పాల్గొన్నారు.

కోదండరాంకు శుభాకాంక్షలు తెలిపిన జేఏసీ నేతలు

-తెలంగాణ ప్రజలు ఆశయాలను సాధనకు నడుం బిగించాలి : కోదండరాం

మేడ్చల్ జనవరి 1, మనం న్యూస్ ః నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో తెలంగాణ ప్రజలు ఆశయాలను సాధనకు నడుం బిగించాలని జేఏసీ ఛైర్మన్ కోదండరామ్ పేర్కొన్నారు. కొత్త సంవత్సర(2018) ఆగమనం పురస్కరించుకుని మల్కాజిగిరి జేఏసీ నాయకులు కోదండరామ్‌ను ఆయన నివాసంలోకలుసుకుని పూల మాలలు,శాలువతో సన్మానించారు. ఆయన చేత కేక్ కట్ చేయించి పంచి పెట్టారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ. ప్రజలందరికి శుభప్రదం కావాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో ప్రజా సమస్యలు అన్ని తొలగి పోయి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కోదండరామ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జేఏసీ మల్కాజిగిరి కన్వీనర్ ఆర్. శ్రీనివాస్, జేఏసీ కో కన్వీనర్ నర్సింగ్,విద్యార్ధి జేఏసీ నాయకులు శ్రీకాంత్, పోచయ్య, యాద గిరి పాల్గొన్నారు.



కోదండరాంను కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న జేఏసీ నాయకులు

కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు తెలిసిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్‌నాయకులు, కాలనీ వాసులు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 1, మనం న్యూస్ ః ఆనంద్‌బాగ్ డివిజన్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములుకావాలని డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని టీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు ,కాలనీ వాసులు కార్పొరేటర్‌ను ఆయన నివాసంలో కలుసుకుని కేక్‌కట్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌కు పూల బోకేలు అందించి , శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్సింగరావు మాట్లాడుతూ ... డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీని మరింత అభివృద్ధి చేసేందుకు తాను అవిరళ కృషి చేస్తానని అయితే రాజకీయాలకతీతంగా కాలనీ వాసులంతా తమకు మద్దతు తెలిపి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. ఈ నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కె. నవీన్‌యాదవ్, వార్డు మెంబర్ కె. సత్యనారాయణ, జంగరాజు, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కురమ సంఘం ఆధ్వర్యంలో కొత్త ఏడాది సంబురాలు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 1, మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను కురమ సంఘం ఆధ్వర్యంలో మల్కాజిగిరి స ర్కిల్ మౌలాలి వీ వీ గార్డెన్స్‌లో కురమ సంఘం నాయకులు కోలాహలంగా ఘనంగా నిర్వహించారు. కురుమసంఘం నేతలు పరంధాములు, జోగు వెంకటేష్, ఆసర్ల శ్రీకాంత్, మహేష్,నాగరాజు, మైన స్వామి, నవీన్‌కుమార్, రమేష్, సుధాకర్, శర్మ తదితరులు కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకలు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమల సంక్షేమం కోరే సీఎం కేసీఆర్ నేతృత్వంలో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని , ఆ ఫలాలు కురమ సోదరులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందాలని వారుపేర్కొన్నారు.



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న కురమ సంఘం

నూతన సంవత్సరం నూతనోత్సాహన్ని నింపాలి

- కేంద్రమాజీ మంత్రి సర్వేసత్యనారాయణ



మేడ్చల్ , జనవరి 1, మనం న్యూస్ ః నూతన సంవత్సర(2018) ప్రజలందరికి మంచి జరగాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణల్లో విజయోత్సవు నూతనోత్సాహన్ని నింపాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ఆకాంక్షించారు. కొత్త ఏడాది పురస్కరించుకుని సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ వి. శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు మహ్మద్ గఫూర్ , దొంతి శ్రీనివాస్ కిష్టయ్యలు మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణను,, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి నందికంటి శ్రీధర్‌లను కలుసుకుని, శాలువతో వారిని సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక మన భాగ్యనగరమని అన్నారు.

కిటకిటలాడిన దేవాలయాలు

శామీర్‌పేట, జనవరి 01, మనంన్యూస్ ః ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని సోమవారం మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తులు ఆలయాలకు వెల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీభవాణిరామలింగేశ్వరస్వామి ఆలయం, శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయం, అలియాబాద్ చౌరస్తాలోని రత్నాలయం, శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి ఆలయం, తూంకుంటలోని గాయత్రిమహాక్షేత్రంతో పాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేంకటేశ్వరస్వామి వారిని ధర్శించుకున్న భక్తులు ఉద్యాన వనంలో సేదతీరుతు క్రీడలు ఆడారు.



భక్తులతో కిటకిట లాడుతున్న దేవాలయాలు

మల్కాజిగిరిలో అంబరాన్నంటిన కొత్త ఏడాది సంబురాలు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 1, మనం న్యూస్ : నూతన(2018) సంవత్సరం వేడుకలను మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు కాగానే ప్రజలు 2017కు వీడ్కోలు పలుకుతూ 2018 కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. వివిధ కాలనీలు, బస్తీలలో తమ ఇళ్లల్లో , అపార్ట్‌మెంట్‌లలో కేక్‌లు కట్ చేసి సంబరాలు అట్టహాసంగా జరుపుకన్నారు,. పలువురు యువకులు కేరింతలు, కేకలు వేస్తూ కేక్‌ను కట్ చేసి టపాసలు పేల్చి మరీ కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు తమ అనుచరులతో కలిసి కేక్ కట్ చేసి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ పరస్ప రం ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలువురు అయ్యప్ప స్వాములు పడి పూజ మండపాలు ఏర్పాటు చేసి అర్ధరాత్రి వరకు స్వా మి వారి సేవలో గడిపారు. 12.01 నిమిషాలు కాగానే కొత్త ఏడాది పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరాన్ని ఘనంగా ఆహ్వానించారు. కొత్త ఏడాది ఆరంభం కావడంతో సోమవారం ఉద యం పలువురు తమ ఇంటిల్లి పాదితో దేవాలయాలను దర్శించుకుని తమకు అంతా మంచి జరగాలని, ఈ కొత్త ఏడాది తమకు అంతా విజ యం కలగాలని, అదృష్టం కలిసి రావాలని దేవుడిని ప్రార్ధించి ఆల యాల్లో స్వామి వారి ఆశీస్సులను పొందారు. అదే విధంగాక్రైస్తవులు చర్చిలలో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని , కేక్‌ను కట్ కేసి పం చి పెట్టారు. ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు.

డ్రంక్ ఆండ్ డ్రైవ్‌లో 65 మందిపై కేసులు

శామీర్‌పేట, జనవరి 01, మనంన్యూస్ : మద్యం సేవించి వాహనాలు నడిపితె కఠిన చర్యలు తీసుకుంటామని అల్వాల్ ట్రాఫిక్ సిఐ రాములు హెచ్చరించారు. ఆదివారం రాత్రి శామీర్‌పేట మండలం తూంకుంట, పేట్‌బషీర్‌బాగ్‌లలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతే ప్రమాదాలు సంబవించి ప్రాణాలు కోత్పోతున్నారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జురుమానతో పాటు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. తూంకుంటలో 25, పేట్‌బషీర్‌బాగ్‌లో 40 డ్రంక్ ఆండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. డ్రంక్ ఆండ్ డ్రైవ్‌ను బాలానగర్ సర్కిల్ ఏసిపి వినోద్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంగురంగుల రంగవల్లికలు




ఇళ్ల ముందు ముగ్గులు వేస్తున్న చిన్నారి

శామీర్‌పేట, జనవరి 01, మనంన్యూస్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకోని ఇళ్ళ ముందు రంగవల్లికలు సుందరంగా ఏర్పాటు చేశారు. సోమవారం నూతన సంవత్సం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఇళ్ళ ముందు రంగురంగుల రంగవల్లికలను వేశారు. హ్యాపి న్యూ ఇయర్ అంటు రంగులతో వేసుకున్నారు. చిన్నారులు, యువతులు పోటీల మీద ముగ్గులు వేసుకున్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కటింగ్

ఆశ్రమంలో చిన్నారులతో గడిపిన పోలీసులు

తాండూరు టౌన్, జనవరి 1(మనంన్యూస్) : వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు పోలీసులు వినూత్నంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు బందోబస్తు నిర్వహించిన పోలీస్‌లు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పట్టణంలోని శిశుగృహలో కేక్ కట్ చేశారు. చిన్నారులతో ఎంతో ఆనందంగా గడిపారు. చిన్నారులకు కావాల్సిన పండ్లు, ఆట వస్తువులు అందజేశారు. డిఎస్పీ రామచంద్రుడు, సిఐలు ప్రతాప్ లింగం, సైదిరెడ్డి, ఎస్ఐలు రేణుకారెడ్డి, సురేందర్‌రెడ్డి ఈ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు.


మ్యాచ్‌లో తలపడుతున్న తెలంగాణ పురుషుల జట్టు


మ్యాచ్‌లో తలపడుతున్న తెలంగాణ మహిళల జట్టు

చండీగఢ్‌పై తెలంగాణ గెలుపు

- తెలంగాణ మహిళల జట్టు ఓటమి
- జాతీయ సీనియర్ కబడ్డీ

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 65వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో చండీగఢ్‌పై తెలంగాణ జట్టు విజయం సాధించింది. సోమవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన పురుషుల మ్యాచ్‌లో తెలంగాణ జట్టు 46-19 తేడాతో చండీగఢ్‌ను చిత్తు చేసింది. మ్యాచ్ ఆరంభంనుంచే చెలరేగి ఆడిన తెలంగాణ జట్టు సునాయసంగా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. మరోమ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 50-18 తో వెస్ట్ బెంగాల్‌ను చిత్తు చేసింది. ఇతర మ్యాచుల్లో కర్ణాటక 75-09తో విదర్భపై, కేరళ 49-35 తో ఒడిషాపై, గుజరాత్ 48-26తో జమ్మూ-కశ్మీర్‌పై, ఢిల్లీ 55-32తో జార్ఖండ్‌పై, ఉత్తర్‌ప్రదేశ్ 48-17తో బీఎస్ఎన్ఎల్‌పై రాజస్థాన్ 42-38తో ఢిల్లీపై విజయాలు సాధించాయి. మధ్యప్రదేశ్ 36-36తో పంజాబ్‌తో డ్రా చేసుకుంది.

మరోవైపు జరిగిన మహిళల విభాగం మ్యాచ్‌లో తెలంగాణ జట్టు ఓటమిని చవిచూసింది. ఇక్కడ వెస్ట్ బెంగాల్ 42-27 తేడాతో తెలంగాణ జట్టుపై విజయం సాధించింది.


తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి

తెలంగాణ-బిహార్ మ్యాచ్ డ్రా

తెలంగాణ-బిహార్‌ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇక్కడ జరిగిన పురుషుల మ్యాచ్‌లో తెలంగాణ 32-32 బిహార్‌లు పాయింట్లతో డ్రా చేసుకున్నారు. మొదటి అర్ధ భాగంలో భారీ ఆధిక్యంలో కనిపించిన తెలంగాణ జట్టు ద్వితీయ అర్ధ భాగంలో మాత్రం పేలవ ఆటతో నిరాశ పరిచింది. మ్యాచ్‌ను దూకుడుగా ఆరంభించిన తెలంగాణ జట్టు ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యాన్ని కనబర్చుతూ ముందుకు సాగింది. తొలి అర్ధ భాగం ఆట ముగిసే సమయానికి తెలంగాణ జట్టు 21-12 భారీ ఆధిక్యంతో ముగించింది. అనంతరం రెండో అర్ధ భాగం ఆటలో మాత్రం తెలంగాణ ఆటగాళ్ల చేతులు ఎత్తేశారు. తేరుకున్న ప్రత్యర్థి జట్టు తెలంగాణపై ఎదురుదాడికి దిగింది. దీంతో ఈ గేమ్‌లో భారీ తేడాతో వెనుకున్న బిహార్ జట్టు చివరికి తెలంగాణతో సమానంగా 32-32తో రెండో అర్ధ భాగంను ముగించింది. దీంతో ఇద్దరి మధ్య జరిగిన ఈ మ్యాచ్ తెలకుండా సమాప్తమైంది.


ప్రత్యేక వంటల పోటీని నిర్వహించిన
ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్

హైదరాబాద్: ఫ్యూచర్ గ్రూప్‌కు చెందిన ప్రముఖ హైపర్ మార్కెట్ చెయిన్, బహుళ ప్రజాదరణ పొందిన ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్ రుచికరమైన వంటకాలను ఇష్టపడే వారి కోసం నైపుణ్యాలను ప్రదర్శించేందుకై ఒక అవకాశాన్ని కలిగిస్తు చెఫ్ వారెవాతో ప్రసిద్ధి చెందిన ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మ న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఒక వంటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించింది. పంజగుట్టలోని ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్ వేదికగా ఈ పోటీలు జరిగాయి. అయితే ఈ పోటీల్లో 15 మంది పాల్గొనగా, మధురానగర్‌కు చెందిన శిల్ప మొదటి బహుమతి గెలుచుకున్నారు. రెండో బహుమతిని విజయ నిర్మల, మూడో బహుమతిని సుజాత గెలుచుకున్నారు.

అంబటి రాయుడుకు పగ్గాలు

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకు హైదరాబాద్ జట్టు ఎంపిక


అంబటి రాయుడు


అక్షత్ రెడ్డి


సిరాజ్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం హైదరాబాద్ జట్టును ఎంపిక చేశారు. సీనియర్ బ్యాట్స్‌మన్ అంబటి రాయుడుకు జట్టు పగ్గాలు అప్పజెప్పారు. విశాఖపట్నం వేదికగా ఈ టోర్నీ జనవరి 8 నుంచి 14 వరకు జరుగునుంది. 16 మందితో కూడిన జట్టును సోమవారం హెచ్‌సీఏ ప్రకటించింది.

జట్టు వివరాలు: 1) అంబటి రాయుడు (కెప్టెన్), 2) పి. అక్షత్ రెడ్డి (వైస్ కెప్టెన్), 3) తన్మయ్ అగర్వాల్, 4) బి. సందీప్, 5) ఎ.ఆశీశ్ రెడ్డి, 6) మహ్మద్ సిరాజ్, 7) ఎమ్. రవీ కిరణ్, 8) మెహిదీ హస్సన్, 9) అకాశ్ భండారీ, 10) టి. రవి తేజ, 11) సుమంత్ కొల్లా (వికెట్ కీపర్), 12) పి. రోహిత్ రెడ్డి (వికెట్ కీపర్), 13) పి. సాకేత్ సాయిరామ్, 14) ప్రజ్ఞయ్ ఓజా, 15) తనయ్ త్యాగరాజన్, 16) కార్తికేయ కాక్.

మేనేజర్: డి. కిషన్ రావ్, **కోచ్:** జె. అరుణ్ కుమార్, **ఫిజియో:** భీషమ్ ప్రతాప్ సింగ్, **ట్రైనర్:** నవీన్ కుమార్ రెడ్డి, **విడియో అనాలిస్ట్:** సంతోష్.



సేవాలాల్ గుడిని నిర్మించాలి

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్: జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఫిలింనగర్‌లో బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహరాజ్ గుడిని కట్టించాలని ఫిలింనగర్ 18 బస్తీలలోని గిరిజన సంఘం కోరింది. ఈ మేరకు సోమవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. వారి వినతికి స్పందించిన ఎమ్మెల్యే ఆలయ నిర్మాణానికి సహకారాన్ని అందజేస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- అమ్మిక రంగయ్య గౌడ్

హిమాయత్‌నగర్,జనవరి01,మనం న్యూస్: మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అమ్మిక రంగయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని కలిసి కేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మిక రంగయ్యగౌడ్ బషీర్‌బాగ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ సైనికులకు గత ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలు చేటాయించినప్పటికిని లబ్ధిదారులకు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మాజీ సైనికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న అమ్మిక రంగయ్య



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్: రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎం.ఎస్.ప్రసాద్‌రావు, వి.వి.రావు, శివప్రసాద్, సలీమ్ జావేద్, దస్తగిర్ ఖాన్, లక్ష్మణరావు, సుధాకర్, రమేశ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి మహాపడిపూజ



నంగునూరు, జనవరి 1, మనం న్యూస్ః మండల కేంద్రమైన నంగునూరులోని కోడూరి సురేష్ గృహంలో గురు స్వాములు కోల రమేష్ గౌడ్, మోర అంజయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పమాలాధారులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం శబరిలో ప్లాస్టిక్‌ను వాడమని స్వాములు ప్రతిజ్ఞ చేశారు.

ముఖ్యమంత్రికి నవల బహూకరణ



హైదరాబాద్, జనవరి 1, మనం ప్రత్యేక ప్రతినిధి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. శంకర్ నాయక్ ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతి, గిరిజన వస్త్రధారణ, వేశ,భాషలకు సంబందించి పుస్తకం రాశారు. ఈ సందర్భంగా సీఏం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తు... అనంతరం అ పుస్తకాన్ని ముఖ్యమంత్రికి బహూకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో జరిగిన పలు కీలక ఘట్టాలను తన పుస్తకంలో రాసినట్లు గుగులోతు శంకర్ నాయక్ (పిహెచ్‌డీ) తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



మౌలాలిహెచ్‌బీ కాలనీ జనవరి 1, మనం న్యూస్ : హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని కృష్ణానగర్‌కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించారు. టీఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, వెంకన్న, ప్రధాన కార్యదర్శి దేవరాజ్, కోశాధికారి కృష్ణమూర్తి చేతుల మీదుగా ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, ప్రవీణ్, వెంకన్న, కాలనీ నాయకులు అనంతాచారీ, ప్రవీణ్, వెంకటేశ్వర్లు,ప్రభావ తి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిఎండిలను కలిసిన ఆర్టిసన్ ఉద్యోగులు



శామీర్‌పేట, జనవరి 01, మనంన్యూస్ : శామీర్‌పేట, మేడ్చల్ మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు, హెచ్52 యూనియన్ నాయకులు ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు, టిఎస్ పిడిసిఎల్ సిఎండడి రఘుమారెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్52 యూనియన్ నాయకులు సాయిలు, శ్రీధర్‌గౌడ్, రాంబాబు, శ్రీనివాస్ గౌడ, రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టాలి

- **నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి**



కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాక రూరల్, జనవరి 1, మనం న్యూస్ః కొత్త సంవత్సరం సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక మినీ ట్యాంక్‌బండ్‌పై నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక మండల కేంద్రంతోపాటు, మండల పరిధిలోని ఆయా మండలాల టీఆర్ఎస్ నాయకులు, ప్రజలతో కలిసి కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ కలిసి రావాలని, 24 గంటల కరెంటుతో వ్యవసాయదారు లు రెండు పూటలా పంటలు పండించాలని ఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గుండెల్లి యెల్లారెడ్డి, జెడ్పిటిసి వేల్పుల గౌతమి మహేష్, టీఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షులు ఆస స్వామి, ఆత్మ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి సంజీవరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రొట్టె రమేష్, ఇస్తారిగల్ల స్వామి, కొట్టె ఇందిర, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జీడిపల్లి రవి, పండు, బండి రాజు, పర్స కష్ణ, గజం కళ్యాణ్, గుడికందుల రాజిరెడ్డి, యాదగిరి గౌడ్, మల్లాయపల్లి మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు కేకు తినిపిస్తున్న జెడ్పీటీసీ



ఎమ్మెల్యేతో పట్టణ యువకులు

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- **సీపీఎస్ విధానంపై అసెంబ్లీలో చర్చించాలి**

మిరుదొడ్డి, జనవరి 1, మనం న్యూస్ః టిపిటిఎఫ్ మిరుదొడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి స్వగృహంలో టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు ఉన్నటువంటి సమస్యలను దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు అందె రాంచంద్రం మాట్లాడుతూ సిపిఎస్ విధానంపై అసెంబ్లీలో చర్చించాలని దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పొన్నమల రాములు, మిరుదొడ్డి మండల టిపిటిఎఫ్ నాయకులు కుర్ర యాదగిరి, శ్రీలత, ర్యాకం మల్లేశం, అమరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనాథ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, షకీల్, మల్లేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు



కేకు కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్, జనవరి 1, మనం న్యూస్ః కార్యకర్తగా ప్రజాసేవ ప్రారంభించి సర్పంచ్, ఎంపిపి, డిసిసిబి చైర్మన్, ఎమ్మెల్యేగా, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నర్సారెడ్డి ప్రజాసేవ చేస్తున్నారని టీఆర్ఎస్ నేతలు, టిఎన్ఆర్ యూత్ సభ్యులు అన్నారు. ఆర్టీసి చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం యువ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో పాత తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నా యకులు ఎన్‌సి. రాజమౌళి గుప్త, ఊడె కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ప్రజాసేవలో యువనాయకుడిగా నర్సారెడ్డి ఎన్నో పదవులు చేపట్టారని, గజ్వేల్ శాస నసభ్యునిగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ము ఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు నెరవేరుస్తున్నారని, కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి నర్సారెడ్డి మరె న్నో పదవులు పొందాలని ఆశించారు. టిఎన్ఆర్ యూత్ సేవ ఆధ్వర్యంలో ఆర్టీసి చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా టిఎన్ఆర్ యువసేన అధ్యక్షుడు సమీర్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్‌లోని ఆశాజ్యోతి ఆశ్రమంలో నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి పండ్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చిన్న మల్లయ్య, జెడ్పిటిసిలు వెంక టేశం గౌడ్, రాంచంద్రం, పార్టీ నేతలు నాయిని యాదగిరి, సాజిద్, రహీం, మహి పాల్‌రెడ్డి, నక్కడ్తి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో తాగునీటి సరఫరా బంద్

నంగునూరు, జనవరి 1, మనం న్యూస్ః కొండపాక మండల కేంద్రం వద్ద హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి నిర్వహణ కోసం నంగునూరు మండలానికి నేడు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ తెలిపారు. తిరిగి మంచి నీటి సరఫరా బుధవారం నుండి పునరుద్ధరించబడు తుందన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఒకరోజు సహకరించాలని కోరారు.

పరిశుభ్రతతోనే ఇండియా గెలుస్తుంది..!

- గౌరవ గృహాల ఆధునీకరణపై బల్దియా నజర్
- పరివర్తన కేంద్రాలుగా పబ్లిక్ టాయిలెట్లు
- నగరంలో మరుగుదొడ్ల మురుగు కంపు బంద్..
- 'మనం మారుదాం'లో జీహెచ్ ఎంసీ ప్రత్యేక చర్యలు



హైదరాబాద్ సిటీ, జనవరి 1(మనం న్యూస్) : జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ అంటేనే అపరిశుభ్రత, కంపు కొడుతుంటాయనేది భావన. అయితే ఆ విమర్శల్ని పటాపంచలు చేసేందుకు సరికొత్తమార్పులు తెస్తోంది బల్దియా. నగర పబ్లిక్ టాయిలెట్లు చూసి ముఖం తిప్పుకుని వెళ్లిపోయే రోజులు. మురుగు, కంపూ అంటూ ముక్కు మూసుకునే బాధలు ఇక మీద హైదరాబాద్‌లో కనిపించవు. బల్దియా ఇప్పుడు సరికొత్త నినాదానికి శ్రీకారం చుట్టింది. టాయిలెట్స్‌ను పరివర్తన కేంద్రాలుగా మారుస్తూ చర్యలు తీసుకుంటోంది. సందేశాత్మక నినాదాలు, అందమైన ముగ్గులు, ప్రముఖ క్రీడాకారుడు సురేష్ రైనా చిత్రాలను వేయిస్తోంది. యువతను ఆకట్టుకునేలా ఓ మంచి నినాదాన్ని కూడా రాయిస్తోంది.. పరిశుభ్రత, ఆరోగ్యంతోనే ఇండియా గెలుస్తుంది.. అనే స్ఫూర్తి దాయక నినాదాన్ని ప్రతి ఒక్క మరుగుదొడ్డిపై ఉండేలా చర్యలు చేపడుతోంది. మరుగుదొడ్లకు గౌరవ గృహాలుగా పేరు మార్చిన జీహెచ్ఎంసీ ఆక్కడి పరిసరాలను సమూలంగా మారుస్తోంది. ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నుంచి అటుగా వెళ్లేవారు ఆగి చూసేంత అందంగా తీర్చిదిద్దుతున్నారు. వాటిని మరుగుదొడ్లుగా కాకుండా పరివర్తన కేంద్రాలుగా ప్రస్తావిస్తోంది. 'మనం మారుదాం-నగరాన్ని స్వచ్ఛంగా మారుద్దాం' అన్న నినాదంలో భాగంగా గౌరవ గృహాల ఆధునికీకరణకు శ్రీకారం చుట్టారు.. నగరంలో నిర్మించు, నిర్వహించు, బదలాయించు పద్ధతిలో 135...109 ప్రీ ఫ్యాబ్రికేటెడ్, 46 సులభ్ కాంప్లెక్స్‌లు, 57 ఇంజనీరింగ్ టాయిలెట్లు, 20 షీ టాయిలెట్స్ ఉన్నాయి..



ఇవేవో.. కార్ల షోరూంలో ఉంచిన కార్లు కాదండోయ్.. న్యూ ఇయర్ రోజు బంజారాహిల్స్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకున్న వాహనాలు



4 నుంచి క్వాయిష్ ప్రదర్శన

అమీర్‌పేట, మనం న్యూస్: నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని క్వాయిష్ ప్రత్యేక వస్త్రాభరణాల ప్రదర్శనను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అర్చన దాల్మియా తెలిపారు. ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు బంజారా హిల్స్ లోని తాజ్‌కృష్ణలో ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. అమీ ర్‌పేట లోని మ్యారీ గోల్డ్ హోటల్లో ప్రద ర్శన పరిచయ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.





నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి అధికారిక నివాసం ప్రగతిభవన్‌లో సీఎం కె. చంద్రశేఖర్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జీహెచ్ఎంసీ కమిషనర్ డా. బి. జనార్ధన్‌రెడ్డి.

శిల్పారామంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మాదాపూర్, జనవరి 1, మనం న్యూస్: నూతన సంవత్సర వేడుకలను సోమవారం శిల్పారామంలో ఘనంగా నిర్వహించారు. సందర్శకులు వేల సంఖ్లలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. సందర్శకుల తాకిడితో శిల్పారామంలో సందడి నెలొంది. బోటింగ్, బ్యాటరీకారు, ఎడ్ల బండి ఎక్కి చిన్నా పెద్ద సంతోషంగా గడిపారు. చేనేత, హస్తకళల ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతో ఆకట్టుకున్నాయి.



సనత్ నగర్‌లో హనుమాన్ విగ్రహాన్ని 8 కేజీలు వెన్నపూస, 8 కేజీల డ్రైఫ్రూట్స్‌తో అలంకరించి పూజలు నిర్వహించారు